www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 26 ఏప్రిల్ 2024 — 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

పులివెందుల నా ప్రాణం

బహిరంగ సభకు హాజరైన జనం, మాట్లాడుతున్న వైఎస్.జగన్

కరువు ప్రాంతానికి కృష్ణా జలాలు తెచ్చాం

బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్

ప్రజాశక్తి-పులివెందుల టౌన్/రూరల్

పులివెందుల నా సొంత గడ్డ ఇది అంటే నా ప్రాణమని, శత్రువులతో చేతులు కలిపిన వారు వైయస్సార్ వారసులు అవుతారా, కరువు ప్రాంతమైన పులివెందులకు కృష్ణా జలాలు తెచ్చాం, అవినాష్‌రెడ్డి ఏ తప్పు చేయలేదని నమ్మాను కాబట్టే టికెట్ ఇచ్చాను, వివేకా బాబాయిని ఎవరో హత్య చేశారో జిల్లా ప్రజలందరికీ తెలుసని ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని సిఎస్ఐ చర్చి మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ పులివెందులలో ఒకప్పుడు ఏమి ఉండేది కాదని, ఇప్పుడు అన్ని ఉన్నాయని గర్వంగా చెప్పుకోగలుగుతున్నామని తెలిపారు. ప్రతి కష్టంలో పులివెందుల ప్రజలు నా వెంటనే నిలిచారన్నారు. మెడికల్ కాలేజ్ వైయస్సార్ కళని ఆయన కళను జూలై చివరి నాటికి నెరవేరుస్తామన్నారు. పులివెందులకు మెడికల్ కళాశాలతో పాటు, క్రికెట్ స్టేడియం, స్కిల్ డెవలప్మెంట్ కళాశాల, ఉద్యాన, వ్యవసాయ కళాశాలతో పాటు ఆదిత్య బిర్లా యూనిట్‌ను తేవడం జరిగిందన్నారు. పులివెందులలో మరెన్నో అభివృద్ధి పనులను చేశామన్నారు. గండికోట రిజర్వాయర్ కింద నష్టపోయిన వారికి నష్టపరహారం ఇచ్చి పూర్తి సామర్థ్యంతో

2లో

నామినేషన్ దాఖలు చేస్తున్న వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

అభివాదం తెల్పుతున్న పవన్, చంద్రబాబు

అధికారమిస్తే రాజంపేటను

జిల్లా కేంద్రం చేస్తాం

వైద్య కళాశాల తీసుకొస్తాం

అన్నమయ్య డ్యాంను పునర్నిర్మిస్తాం

రాజంపేట, రైల్వేకోడూరు సభల్లో చంద్రబాబు, పవన్ కల్యాణ్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్/రైల్వేకోడూరు

ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వస్తే రాజంపేటను జిల్లా కేంద్రంగా చేస్తామని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. చంద్రబాబు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఉమ్మడిగా రాజంపేట, రైల్వేకోడూరుల్లో ప్రజాగళం బహిరంగ సభలు నిర్వహించారు. ఆయా సభల్లో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ జగన్ పాలనలో ధరలు ఆకాశాన్నంటి పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు అడుగంటాయని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసమే కూటమిగా ఎన్నికల్లోకి వెళుతున్నామని, సైకో పాలను చరమగీతం పలికి ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వచ్చేందుకు మొట్టమొదట రాజంపేటతోనే శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రంలో సంక్షేమం తీసుకొస్తామని తెలిపారు. రాజంపేట వాసులు ఆదరించి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డిలను డిపాజిట్లు కూడా దక్కకుండా కూటమి

2లో

రాజంపేట ప్రజాగళం బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్

ఇండియా వేదిక అభ్యర్థులను

గెలిపించుకుందాం

బిజెపి కూటమి, వైసిపి అభ్యర్థులను ఓడిద్దాం

ఎన్నికల సదస్సులో వక్తల పిలుపు

ఎన్నికల సదస్సులో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్

ప్రజాశక్తి - కడప అర్బన్

కేంద్రంలోని బిజెపిని, రాష్ట్రంలో ఎన్‌డిఎ భాగస్వామ్య పార్టీలు, వైసిపి అభ్యర్థులను ఓడిద్దామని, ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించుకుందామని వక్తలు పిలుపునిచ్చారు. గురువారం వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ అధ్యక్షతన ఎన్నికల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ మాట్లాడుతూ ఇండియా కూటమిలో కాంగ్రెస్ ప్రధాన శక్తిగా ఉందని పేర్కొన్నారు. బిజెపి ఏకఛత్రాధిపత్యం ఉండాలని కోరుకుంటుందని తెలిపారు. 10 సంవత్సరాల్లో మోడి సాధించిందని ఏమిటని ప్రశ్నించారు. నిరుద్యోగ సమస్య విలయతాండం చేస్తుందని పేర్కొన్నారు. ఎలాంటి అభివృద్ధి చేయకుండానే భారత దేశం ప్రపంచంలో 3వ ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని మోడి ఎలా చెబుతున్నారో అర్థం కావడంలేదని చెప్పారు. రిజర్వ్‌బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురామరంజన్ బిజెపి ప్రభుత్వం

2లో

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

2లో

ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

8లో

8లో

వైభవంగా శ్రీ కోదండరాముడి చక్రస్నానం

ఇండియా వేదిక..

(మొదటిపేజీ తరువాయి) దేశంలో ధనిక, పేద తరత మ్యాన్ని పెంచుతుందని వ్యాఖ్యనించారని గుర్తుచేశారు. 400 సీట్లు వస్తే హిందు రిపబ్లిక్‌గా మారుస్తాం అంటున్నారని చెప్పారు. మతాన్ని చెప్పుకుని రాజ్యం ఏలాలని చూస్తున్నారన్నారు. మోడిని గెలిపిస్తే రాజ్యాంగం అపహాస్యం, మతమార్పిడి ప్రోత్సహించడం,

మాట్లాడుతున్న తులసిరెడ్డి

ఎన్ఆర్‌సి, సిఎఎ, ఎన్‌పిఆర్ అమలు చేస్తారని హెచ్చరించారు. ముస్లిముల పౌరసత్వం ప్రమా దంలో పడుతుందని తెలిపారు. రాష్ట్రంలో బాబు, జగన్, పవన్ కలిపితే బిజెపి అన్నారు. ఇక్కడ బిజెపికి డిపాజిట్ రాదని, 3 పార్టీల్లో ఎవరు గెలిచినా బిజెపి చేతిలో కీలుబొమ్మలుగా ఉంటారని పేర్కొన్నారు. బిజెపికి ఎంపి సీట్లు తక్కువ వస్తే మద్దతు ఇస్తామని జగన్ చెబుతున్నారని తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన బిజెపి మోసం చేసిందన్నారు. జగన్, బాబు జైలుకు వెళ్లకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రజలను బలిచేస్తున్నారని విమర్శించారు.

మాట్లాడుతున్న జి.చంద్రశేఖర్

కూటమిని బలపరచడం ద్వారానే దేశంలో ప్రత్యా మ్నాయంగా ఉంటుందని తెలిపారు. కూటమి కడప ఎంపి అభ్యర్థి షర్మిల, ఎంఎల్ఎ అఫ్జల్ ఖాన్‌ను, కమలాపురం సిపిఐ అభ్యర్థి గాలి చంద్ర, మిగిలిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపు సిపిఎం నాయకులు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి మాటాడుతూ కేంద్రంలో బిజెపిని, రాష్ట్రంలో జగన్‌ను ప్రభుత్వాన్ని ఓడించాల్సిన చారిత్రక ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న మనోహర్

ఎన్నికల కురుక్షేత్రానికి 18 రోజుల సమయం ఉందని చెప్పారు. దుష్టచతుష్టయాన్ని ఓడించాలని పిలుపు నిచ్చారు. జగన్ పాలనలో రాష్ట్రంలో అప్పులు ఫుల్, అభివృద్ధి నిల్, సంక్షోభంలో సంక్షేమం ఉందని పేర్కొన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ బిజెపి రక్షణ రంగంలో ప్రయివేట్ వ్యవస్థను తీసుకువచ్చిందని విమ ర్శించారు ఆప్ జిల్లా అధ్యక్షులు తిరుమలరెడ్డి మాట్లాడుతూ బాబు, జగన్, పవన్, బిజెపిని ఒకే సారి సమాది చేయాలని పిలుపు నిచ్చారు. బిజెపి ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులను జైళ్లకు పంపిస్తున్నారని పేర్కొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, కార్యదర్శివర్గ సభ్యులు మనోహర్, రామమోహన్, శివకుమార్ మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని, ఉద్యోగులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇబ్బంది పెడుతున్నాయని చెప్పారు.

మాట్లాడుతున్న నాగసుబ్బారెడ్డి

మాట్లాడుతున్న తిరుమలరెడ్డి

కార్మిక చట్టాలను కుదించారని తెలిపారు. జిల్లాలో 5 లక్షల మంది కార్మికులు ఉన్నారని పేర్కొన్నారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పిన జగన్ మోసం చేశారని విమర్శించారు. సిపిఎం శ్రేణులు ఓట్లు పక్కకు పోకుండా చూడాలని, కాంగ్రెస్ పార్టీ వాళ్లు కలుపుకుని పోవాలని కోరారు. సదస్సులో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరిరెడ్డి, సత్యనారాయణ చారి, శ్రీనివాసులురెడ్డి, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు వీరనాల శివకుమార్, రాజేంద్ర ప్రసాద్, చిన్ని, వివిధ మండలాల, పార్టీ శాఖ కార్యదర్శులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రామమోహన్

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

- ఎపి జెఎసి చైర్మన్ శ్రీనివాసులు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎన్నికల విధులకు హాజరయే ఉద్యోగులు విధిగా పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకుని ప్రజా స్వామ్యపరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని ఎపి ఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు, జెఎసి చైర్మన్ బి. శ్రీనివాసులు కోరారు. గురువారం ఎన్‌జిఒ హోమ్‌లో మీడియాతో మాట్లాడారు. ఫారం -12ను జమ చేయడానికి ఈనెల 26న ఆఖరి రోజు అని, ఎన్నికలు విధులకు ఉద్దేశించ బడిన సిబంది సంబంధిత రిటర్నింగ్ అధికారులకు జమ చేయాలని పేర్కొన్నారు. రాజ్యాగం ప్రసాదించిన ఓటు హక్కు ను వినియోగించు కోవాలని తెలిపారు. ఉద్యోగులు ఏ నియోజకవర్గంలో ఓటు ఉన్నా సంబంధిత పనిచేస్తున్న నియోజకవర్గ సదుపాయ కేంద్రంలో ఓటు వేసుకోవడానికి అవకాశం ఉందని చెప్పారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్ వేయడానికి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గం ఆర్ఒ కార్యాలయాల్లో ఎర్పాటు చేశారని పేర్కొన్నారు. మే 5 న జరిగే పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల కార్యక్రమంలో ఉద్యోగుల హాజరయ్యేందుకు వీలుగా స్పెషల్ క్యాజువల్స్ లీవు వెంటనే ప్రకటించాలని కోరారు. ఫారం -12 ను జమ చేయడానికి సాంకేతిక, ఇతర ఇబ్బందులు ఉన్నా ఎపి ఎన్‌జిఒ సంఘ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. తప్పని సరిగా వంద శాతం పోస్టల్ బ్యాలెట్‌లు ఉద్యోగులు వినియోగించుకోవాలని చెప్పారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి.రవికుమార్, సహా అధ్యక్షులు తిమ్మారెడ్డి, ఎపిజెఎసి నాయకులు చిన్నయ్య, శైలేశ్వర్, పద్మనాభం పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

ప్రాంగణ ఎంపికల్లో 'కందుల' ప్రతిభ

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రముఖ బహుళ జాతీయ సంస్థ అయిన పెటిఎం (బెంగుళూరు) కంపెనీ వారు కందుల విద్యాసంస్థలు కెఎస ఆర్ఎం, కెఎల్ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబిఎ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ప్రతిభ చూపారని ఎమ్‌డి కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి తెలిపారు. కెఎస్ఆర్ఎం మేనేజ్‌మెంట్ స్టడీస్ నుంచి ఆరుగురు, కెఎల్ఎం కళాశాల నుంచి ముగ్గురు విద్యార్థులు ప్రతిభ చాటారని పేర్కొన్నారు. వీరు కస్టమర్ సక్సెస్ మేనేజర్ విధులకు ఎంపికయ్యారని చెప్పారు. వారికి ఏడాదికి వేతనం రూ.4లక్షలని తెలిపారు. కంపెనీలో మేలో రిపోర్టు చేస్తారన్నారు. ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ, వైస్ చైర్మన్ కందుల మదన్ మోహన్‌రెడ్డి, ఎఎం పి.ప్రేమ్‌కుమార్ అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ నాగమణి, డాక్టర్ ఎం.వి.రత్నమ్మ, ప్లేస్మెంట్ ఆఫీసర్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

'పోతుల' వస్త్రదానం

ప్రజాశక్తి - కడప అర్బన్

పోతుల సరస్వతమ్మ 3వ వర్ధంతి సందర్భంగా పోతుల వెంకట్రామిరెడ్డి గురువారం వస్త్రదానం, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా అమవాస్య రోజు తల్లిదండ్రుల పేరుతో అన్నదానం చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బాల ఓబుల్‌రెడ్డి, ఓబుల సుబ్బారెడ్డి, పోతల శివరామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నీతు కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

పథకాలు అందించాం.. ఆదరించండి : సుధా

ప్రజాశక్తి- గోపవరం

వైసిపి ప్రభుత్వ పాలనలో కుల మత రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించామని బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా పేర్కొన్నారు.. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గురువారం వైసిపి నాయకులతో కలిసి అనంతరాజపురం, గుండం వారి పల్లిలోలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తమ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. బద్వేలు డివిజన్‌లో సిసి రోడ్లు, సాగు తాగునీరు అన్ని సమస్యలను పరిష్కరించామని చెప్పారు. ఎన్నికల్లో పార్లమెంట్ అభ్య ర్థిగా వైఎస్ అవినాష్ రెడ్డిని ,బద్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధా

అధికారమిస్తే ..

(మొదటిపేజీ తరువాయి) అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాజంపేట వాసులు జీర్ణించుకోలేని అంశం జిల్లా కేంద్రం, వైద్య కళాశాలలు తరలిపోయాయని, ఇందుకు పెద్దిరెడ్డి కుటుంబమే ముఖ్య కారణమని ఆరోపించారు. ఇసుక దోపిడీ కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయి సుమారు 40 మంది మృత్యువాత పడితే వైసిపి ప్రభుత్వం నేటికీ వారిని ఆదుకున్న పాపాన పోలేదన్నారు. తాము అధికారంలోకి వస్తే పింఛ, అన్నమయ్య డ్యాములు పునర్నిర్మించి మాచుపల్లి బ్రిడ్జి నిర్మిస్తామని, గాలేరు నగరి కాలువ పూర్తి చేసి కృష్ణాజలాలు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఒంటిమిట్టలో చేనేత కుటుంబానికి చెందిన సుబ్బారావు తన పిల్లల చదువుల కోసం తన నాలుగు ఎకరాల ఆస్తి అమ్మి ఆర్థిక సమస్యలు తీర్చుకోవాలని చూస్తే వైసిపి నాయకులు ఆయన భూమిని ఆక్రమించి చేనేత కుటుం బంలో ముగ్గురు ఆత్మహత్యకు పాల్పడే విధంగా దౌర్జన్యాలకు పాల్పడ్డారని ఆవేదన చెందారు.నాడు తెలుగుదేశం పార్టీ చేనేత కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందజేసి అండగా నిలబడ్డామని తెలిపారు. మృతుడు సుబ్బారావు కుమార్తెను బహిరంగ సభలో దగ్గరకు తీసుకుని ఓదార్పునిచ్చారు. లక్ష్మీ ప్రసన్నపై చదువులకు తాము అండగా ఉంటామని, ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఇసుక దోచుకోవడం కోసం ముందస్తు హెచ్చరికలను బేఖాతరు చేసి అన్నమయ్య డ్యాం కొట్టుకొని పోవడానికి స్థానిక నేతలు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డిలే కారణమని పేర్కొన్నారు. లస్కర్‌గా విధులు నిర్వహిస్తున్న రామయ్య ప్రాణాలు తెగించి ప్రజలను అప్రమత్తం చేయడం వలన కొంత ప్రాణనష్టం తప్పిందని, లస్కర్ రామయ్యను జనసేన పార్టీ రూ.2 లక్షలు ఆర్థిక సాయం చేసి సత్కరించిందని గుర్తు చేశారు. నియోజకవర్గం, పార్లమెంటు స్థాయిలో మార్పు తీసుకురావడం యువత వలనే సాధ్యమవుతుందని తెలిపారు. యువత, ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి ఓటు ఆయుధంతో వైసిపి నాయకులను తరిమికొట్టాలని, ప్రజల ప్రాణాలకు తన ప్రాణాలు అడ్డువేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి, ఎన్‌డిఎ కూటమి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి, టిడిపి అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమ్మర్తి జగన్మోహన్ రాజు, బిజెపి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మంగంపేటను దోచుకున్న పెద్దిరెడ్డి

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుమారుడు మిథున్‌రెడ్డి కోడూరు ప్రాంతంలో మంగంపేట మైనింగ్‌ను దోచుకున్నారని వారికి ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని టిడిపి అధినేత చంద్రబాబు అన్నారు. రైల్వేకోడూరు టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపనందరెడ్డి ఆధ్వర్యంలో ప్రజాగళం యాత్రలో భాగంగా రాత్రి రైల్వేకోడూరులో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని ముఖ్యమంత్రి జగన్ ఇంటికి పంపే సమయం ఆసన్నమైందన్నారు. రైల్వేకోడూరులో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా వైసిపి అభ్యర్థి గెలిచిన ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పిఠాపురంలో నన్ను ఓడించేందుకు పెద్దిరెడ్డి పావులు కదుపుతున్నాడని అది అసంభవమన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగాల్రాయడు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పులివెందుల నా ప్రాణం ..

(మొదటిపేజీ తరువాయి) చిత్రావతి రిజర్వాయర్‌కు 10 టిఎంసిలు, పైడిపాలెం రిజర్వాయర్‌కు 6 టిఎంసిల నీరు నింపామన్నారు. ఎర్రబెల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా లింగాల మండల గ్రామాలతోపాటు యురేనియంకు, పరిసర ప్రాంతాలకు తాగునీటిని ఇవ్వడానికి పనులు చివరి దశలో ఉన్నాయన్నారు. జిఎంఎస్, హెచ్ఎన్ఎస్ కాలేటి వాగు ద్వారా చక్రాయపేట మండలానికి నీళ్ల ఇవ్వడానికి పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. ఎంతమంది కలిసి వచ్చినా వైసిపి విజయాన్ని ఆపలేరని, జగన్ ఒంటరిగానే పోరాడి వాటిని గెలిపిస్తారనీ కడప పార్లమెంట్ సభ్యుడు అవినాష్‌రెడ్డి అన్నారు. అభివృద్ధి సంక్షేమం చేస్తున్నాం ఎదుర్కోలేక టిడిపి, జనసేన విష ప్రచారాలు చేస్తున్నారని అబద్దాన్ని వందసార్లు చెప్తే అది నిజం అని నమ్ముతారని దురద దేశంతో మాట్లాడుతున్నారన్నారు. వారి మాటలు నమ్మి మోసపోకూడదన్నారు. తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి రావాలని బాబు, పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసి అసెంబ్లీ అభ్యర్థిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని, పార్లమెంట్ అభ్యర్థిగా నన్ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్‌రెడ్డి, మున్సిపల్ వైసిపి ఇన్‌ఛార్జి మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, నియోజకవర్గంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మృతిచెందిన పెద్ద బాలుడు

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి - మైదుకూరు

బతుకు తెరువు కోసం ఉపాధి కూలీ పనికి వెళ్లి గుండెపోటుతో మరణించిన సంఘటన మైదుకూరు మండలం గంజికుంట గ్రామపంచాయతీ లెక్కల వారి పల్లె గ్రామంలో చోటు చేసుకుంది. గురువారం ఉపాధి కూలీ గవ్వల పెద్ద బాలుడు (62)లెక్కలవారిపల్లెలో పనులు చేస్తుండగా అస్వస్థకు గురై గుండె పోటుతో స్పృహ తప్పిపడిపోయాడు. స్థానికులు వెళ్లగా అప్పటికే మృతి చెందాడు. ఏపీవో, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్స్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గవ్వల పెద్ద బాలుడు మృతి చెందడంతో కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

కెఒఆర్ఎం కళాశాలలో మాక్ పాలిసెట్

ప్రజాశక్తి- కడప అర్బన్

నగరంలోని స్థానిక కెఒఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా మాక్ పాలిసెట్ 2024 నిర్వహించారు. పరీక్షకు 254 మంది విద్యార్థులు హాజరయ్యారు. కళాశాల కరస్పాండెంట్ లిఖిత రెడ్డి మాటాడుతూ రానున్న శాస్త్ర, సాంకేతిక మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్య అభివృద్ధిని పెంచుకోవాలని పేర్కొన్నారు. మార్పులకు అనుగుణంగా అర్హత కలిగిన ఉపాధ్యాయులు, కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ కమ్యూనికేషన్ లేబొరేటరీలు, సంపూర్ణ వ్యక్తిత్వ అభివృద్ధి, ఇతర వనరులు తమ కాలేజీలో ఉన్నాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ జి. లావణ్య మాట్లాడుతూ డిప్లొమాలో కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్, సివిల్ కోర్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో విభాగాధిపతులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-ముద్దనూరు

అప్పుల బాధలు తాళలేక గుడ్లోల్ల నాగరాజు(32) అనే వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎర్రగుంట్ల రైల్వే ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. ఎస్ఐ తెలిపిన.. వివరాల ప్రకారం ముద్దనూరు మండలంలోని వేల్పుచెర్ల గ్రామం హరిజనవాడకు చెందిన నాగరాజు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడని తెలిపారు. అప్పుల బాధలు తాళలేక బుధవారం రాత్రి ముద్దనూరు మంగపట్నం మార్గంలోని రైలు పట్టాలపై రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసి మృత దేహాన్ని ప్రొద్దుటూరు ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

వివాహానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చెన్నూరు

మండలంలోని నజీర్‌బేగ్ పల్లె గ్రామంలో ముద్దల బాలమ్మ, జయరాముడు కుమారుడు జయరాముడు వివాహానికి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి పోచమరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి గారి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు.

భర్త విజయానికి భార్య ప్రచారం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

ఆంధ్ర రాష్ట్రంలో పేద బడుగు బలహీనవర్గాల ఆర్థిక అభివృద్ధి కోసం సంక్షేమ పాలన కొలసాగాలంటే వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి చేసుకోవాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి సతీమణి కవితమ్మ ప్రజలను కోరారు. గురువారం మండలంలోని పంచాలమర్రి పంచాయతీలో సర్పంచ్ నాగేంద్రబాబు ఆధ్వర్యంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గుండ్లలో ముట్లవారిపల్లి, గుండురు వారిపల్లి, మేకలవారిపల్లె, పంచాలమర్రి, దళితవాడలలో ఇంటింటికి వైసిపిని గెలిపించాలని కోరారు. మరో మారు వైసిపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. రాజంపేట ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డిలకు గెలిపించాలని అభ్యర్థిం చారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలీ కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, మల్లయ్య కొండ చైర్మన్ మల్‌రెడ్డి, సింగల్ విండో చైర్మన్ భార్గవరెడ్డి, నాయకులు వెంకటరమణారెడ్డి, ఎల్ఐసి రమణారెడ్డి, రవిశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ పరిశీలన

ప్రజాశక్తి - కడప అర్బన్

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాకు నియమించిన సాధారణ, వ్యయ పరిశీలకులు గురువారం కలెక్టరేట్‌లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్‌ను పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి పర్యవేక్షణ నిమిత్తం జిల్లాకు చేరుకున్న సాధారణ పరిశీలకులు కునాల్ సిల్కు, భానుదాస్ పాలవె జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు, ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ తో కలిసి పరిశీలించారు. కంట్రోల్ రూమ్ లోని అన్ని విభాగాల సిబ్బంది నిర్వహిస్తున్న విధులను పరిశీలించారు. సందర్భంగా జిల్లా ఎన్నికల కంట్రోల్ రూమ్ ఇన్‌ఛార్జి జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, ఎంసిసి, ఎంసిఎంసి, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ సెల్, ఎస్పెండెచర్ మానిటరింగ్ సెల్, సీజర్స్, సువిధ, గ్రీవిన్స్, రిడ్రెసల్ సెల్ మొదలైన విభాగాల సిబ్బంది నిర్వర్తిస్తున్న విధులను గురించి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా పరిశీలకులకు వివరించారు. కంట్రోల్ రూమ్ సేవలపై ఎన్నికల పరిశీలకులు సంతప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాటు వ్యయ పరిశీలకులు రమేష్ భారతి కే.ఎస్, సత్యేంద్ర సింగ్ మెహరా, రాజేష్ కుమార్ మీనాతో పోలీస్ పరిశీలకులు అర్జీత్ సేన్ ఠాకూర్, సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులు, కంట్రోల్ రూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

వడదెబ్బపై అప్రమత్తంగా ఉండండి

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

వడదెబ్బపై అప్రమత్తంగా వ్యవహరించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ బాబు, ఎంపిడిఒ షాలెట్ వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఆధ్వర్యంలో వడదెబ్బ గురుంచి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సమా వేశంలో ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రస్తుతం ఎండల తీవ్రత రోజురోజుకి అధికంగా నమోదవుతున్నాదని, అధిక ఉష్ణోగ్రత ప్రభావంతో వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులు, బాలింతలు, దిన సరి కూలీలు వడదెబ్బ భార్యన పడే అవకాశం ఉందని తెలిపారు. వైద్య ఆరోగ్య కార్యకర్తలు గ్రామాలను సందర్శించి ప్రజలకు వడదెబ్బ లక్షణాలను వివరించాలని తెలిపారు. మహా త్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీ లకు ఒఆర్ఎస్ ద్రావణం ప్యాకెట్లను ఇవ్వాలన్నారు. ఉదయం, సాయంత్రం వేళలోనే కూలీలు పనికి వెళ్లాలన్నారు. తగినంత ఎక్కువ మోతాదులో నీటిని తీసుకోవాలని, పండ్ల జూస్‌ను, కొబ్బరి నీళ్లను అధిక మోతాదులో తీసుకోవాలని సూచించారు. డాక్టర్ రమేశ్‌బాబు మాట్లాడుతూ వడదెబ్బ లక్ష ణాలు గురుంచి వివరించారు. వీలైనంత ఎక్కువ నీరు, పండ్ల రసాలు, కాటన్ దుస్తులు, వదులుగా వున్న దుస్తులను ధరిం చాలన్నారు. ఎండ

వడదెబ్బపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి, ఎంపిడిఒ

తీవ్రంగా వున్నపుడు పనికి వెళ్లరాదని, ముదు రు రంగు దుస్తులను ధరించరాదని, కలుషిత ఆహారం, మాం సాహారం తగ్గించాలని కోరారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే చల్లని ప్రదేశానికి చేర్చాలని, ఉప్పు కలిపిన మజ్జిగ గానీ, గ్లూకోజ్ గానీ, ఒఆర్ఎస్‌ను తాగించాలని అన్నారు. వీలైనంత త్వరగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని చెప్పారు. కార్యక్ర మంలో ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, పర్యవేక్షక సిబ్బంది పాల్గొన్నారు.

దోమలను నిర్మూలిద్దాం..మలేరియాను దూరం చేద్దాం

-ప్రతి శుక్రవారం డ్రైడేని పాటించాలి

రామాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

ప్రజాశక్తి-రామాపురం

దోమలను నిర్మూలిద్దాం మలేరియాను దూరం చేద్దామని మండల వైద్యాధికారి వినోద్‌కుమార్ అన్నారు. ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా నిర్మూలనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమకాటు వల్ల మలేరియా, డెంగీ లాంటి ప్రాణాంతకమైన విష జ్వరాలు వ్యాపిస్తాయని అన్నారు. దోమ లను లార్వా దశలోనే అంతం చేయాలన్నారు అందుకోసం వారంలో ఒకరోజు డ్రైడే పాటించి దోమలను నిర్మూలిద్దమన్నారు. దోమలను నివారించడం వల్ల మలేరియా నిర్మూలించవచ్చునని తెలిపారు. అనంతరం పిహెచ్‌సి నుంచి మూడు రోడ్ల కూడలి వరకు, తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ దివ్యశ్రీ, సిహెచ్ఒ ఎలియెదర్, పిహెచ్ఎన్ విజయ్‌కుమారి, హెల్త్ సూపర్వైజర్ ఉమామహేశ్వరి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. **కలకడ :** ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని కలకడ ఎర్రకోటపల్లి వైద్యాధికారులు ఎంవి.కిషోర్ కుమార్ రెడ్డి, మోహన్ లు పేర్కొన్నారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా కలకడ, ఎర్రకోటపల్లి పిహెచ్‌పి ముందుగా సిబ్బందికి ప్రపంచ మలేరియా దినోత్సవం ప్రాముఖ్యతను గురించి అవగాహన కల్పించారు. అనంతరం వేపాకు పొగ– దోమలకు సెగ , చిన్నప్రాణులు–పెను ప్రమాదం, దోమ పుట్టరాదు–దోమ కుట్టరాదు, నెట్ కట్టు–దోమ పట్, ఒకే మాట– పరిశుభ్రత బాట ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలి అనే నినాదాలు కలకడ, పాపిరెడ్డిగారిపల్లి పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రాజమ్మ, జి.జయరామయ్య ఎంపిహెచ్ఇఒ, ఇఒ ఎంపిహెచ్ఒ యం.వెంకటేశ్వరరావు, హెల్త్ సూపర్వైజర్, రామకృష్ణమ్మ, బి.రెడ్డమ్మ, సిహెచ్ఒలు, బి. అశ్విని, ఎ.రాజసులోచన, కె.కనకమ్మ, ఎస్.లావన్య, మహ్మద్, షరీఫ్, ఆరోగ్య కార్యకర్తలు, వాణి, రమణమ్మ, డి.వరలక్ష్మి. జె.భాగ్యమ్మ. బి.లక్ష్మిర్.శివప్రసాద్‌బాబు, సి.లక్ష్మిదేవి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు:** దోమకాటుతో వచ్చే వ్యాధులపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ బి.శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. మలేరియా దినోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమకాటు వల్ల మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా, మెదడువాపువ్యాధి, బోదకాలు వంటి వ్యాధులు వస్తాయని అన్నారు. దోమలు పుట్టకుండ, కుట్టకుండ చూసుకోవాలన్నారు. డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ దోమలు వృద్ధి చెందే ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండే ప్రదేశాలు, కూలర్లు రోళ్లు, ఉపయోగంలోలేని టైర్లు తదితర వాటిని తరచూ పరిశీలించి నీరు నిల్వలేకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్వోదయ ఇంటిగ్రెటెడ్ రూరల్ డెవెలప్‌మెంట్ సొసైటి అధ్యక్షుడు సుబ్బారెడ్డి, ఆరోగ్య కార్యదర్శులు పాల్గొన్నారు. **నందలూరు :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో నందలూరు బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భముగా మండల వైద్యాధికారి డాక్టర్ డి.కార్తీక్‌విశ్వనాథ్ వైద్య సిబ్బంది ప్రతిరోజు గ్రామంలో మలేరియా నివారణ గురించి సమావేశాలు నిర్వ హించి దోమలు వృద్ధి చెందకుండా ప్రజలకు వివరించ వలెనని ఆదేశించారు. మలేరియా నివారణలో ప్రజలు భాగ స్వా మ్యులై తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని ఇంటి పరి సర ప్రాంతాలలో మురికినీటి నిల్వలు లేకుండా ఉంచుకొని, దోమతెరలు వాడవలెనని సూచించారు.జ్వరం వచ్చిన వెంటనే ఉపకేంద్రం లేదా ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మలేరియా నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇంటితో పాటు బయటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి ఆవరణంలో పిచ్చి మొక్కలు, టైర్లు, కొబ్బరి చిప్పలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. మలేరియా రహిత సమాజంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దోమల నియంత్రణకుచర్యలు చేపట్టి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్య క్రమంలో సిహెచ్ఒ నారాయణ, పిహెచ్ఎన్ శైలజ, సూపర్వైసర్ సునీల్, లక్ష్మయ్య, హెల్త్ అసిస్టెంట్, ఎంఎల్‌పిహెచ్, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు: ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

కలకడ: ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, వైద్యసిబ్బంది

సచివాలయం వద్ద పనులు కల్పించాలంటూ నిరసన చేస్తున్న కూలీలు

'ఉపాధి' పనులు కల్పించండి

ప్రజాశక్తి-రామాపురం

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అందరికీ సమానంగా పనులు కల్పించాలని కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ కూలీలు ఎంపిడిఒ ఫిర్యాదు చేశారు. మండలంలోని కసరెడ్డిగారిపల్లి పంచాయతీ వడ్డేపల్లి గ్రామప్రజలు రైతు వెంకటయ్య, గంగరాజు, ఆదినారాయణ, రమేష్, సుబ్బమ్మ, సరస్వతి, మహేశ్వరి, సాయమ్మ, చిన్నమ్మ, లక్ష్మీదేవి, మమత, వెంకటసుబ్బమ్మ, లక్ష్మీదేవి, అంజనమ్మ, శశి రేఖ, చిట్టెమ్మ, దేవి, సుబ్బమ్మ, లక్ష్మీదేవి, వెంకటసుబ్బమ్మ, అంజనమ్మ, లక్ష్మీదేవి మరో కొంతమంది గురువారం తమకు పనులు కల్పించాలని స్థానిక ఎంపిడిఒ, ఎపిఒలకు ఫిర్యాదు చేశారు. రామాపురం మండలం కసిరెడ్డిగారిపల్లి గ్రామ సచివాలయం ఎదుట పనులు కల్పించాలని కూలీలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ తమ గ్రామంలో చాలా మంది కూలి పనులు చేస ుకుని జీవిస్తున్న మని అన్నారు. బయట ప్రాంతాలకు పోవాలన్నా పనులు లేక ఇంటి వద్దనే ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి వద్దఎలాంటి వ్యవసాయ పనులు కూలి పనులు లేక ఇతర గ్రామాలకు వలసలు వెళ్ళవలసి పరిస్థితి వచ్చిందని అన్నారు. గత రెండు వారాల క్రితం గ్రామం నుంచి పురుషులు, మహిళలు 25 మందికి కలిపి పనులు కల్పించారని తెలిపారు. డకోట గుంత పూర్తి చేస్తే రూ.32వేలు డబ్బులు వస్తుందని ఉపాధి సిబ్బంది చెప్పడంతో ఈ పని పూర్తి అయ్యాక రూ.22.వేలు బిల్లులు మాత్రం కూలీలకు వచ్చిందని తమకు ఒక్కొక్కరికి రూ.130లు చొప్పున రోజు కూలి పడిందని వారు తెలిపారు. మా గ్రామ కూలీలకు మాత్రం ఫీల్డ్ అసిస్టెంట్ పనులను చౌడు భూముల్లో, రాళ్ళల్లో గుట్టల్లో గట్టిగా ఉండే స్థలాలలో పనులు చూపిస్తున్నారని, మిగిలిన కూలీలకు మాత్రము వాళ్లకు నచ్చినట్లు పనులు కనిపిస్తున్నారని అన్నారు. రోజు మాదిరిగానే గురువారం ఉపాధి పనికి 25 మంది వెళ్లగా అక్కడ గట్టి నేల, చౌడు భూమి, రాళ్లల్లో డకోట పని పెట్టారని తెలిపారు. ఈ పని గడ్డపారులు దిగడం లేదని చాలా కష్టంగా ఉందని పని మార్చమని కూలీలు అడగగా లొకేషన్‌లో ఉన్న పని మాత్రం చేయాలి లేకుంటే మీ దిక్కు వున్న చోట చెప్పుకోండి ఫీల్డ్ అసిస్టెంట్ అంటున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఎపిఒ సురేంద్ర నాథ్‌రెడ్డిని ఎంపిడిఒ ప్రభాకర్‌ను విలేకరులు వివరణ కోరగా పనులు కావాల్సిన వారికి పనులు కల్పిస్తామని అని చెప్పారు. అనంతరం ఎంపిడిఒ ప్రభాకర్‌ను వివరణ కోరగా కూలీలు పనులు కావాలని అడిగిన వెంటనే అనుకూలంగా ఉండే చోట కూలీలకు పనులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించామని చెప్పారు.

పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-చాపాడు

మండలంలోని అయవారిపల్లి పంచాయతీ తిమ్మాయిపల్లె గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు, అన్వర్ భాషా, వారి అనుచరులు జిల్లా అధికార ప్రతినిధి ముని శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్టా సుధాకర్‌యాదవ్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనపై విసుగు చెంది చాలా మంది టిడిపిలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు. టిడిపిలో ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. టిడిపి గెలుపునకు ప్రతి ఒక్కరూ చేయాలని కోరారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే అవినీతి లేని పాలన అందిస్తారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు అన్నవరం సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపిలు ద్వార్శల గురువిరెడ్డి, వైవి .సుబ్బారెడ్డి, మధు, మాజీ జడ్‌పిటిసి మేకల బాబు, టిడిపి నాయకులు నారపురెడ్డి, వీరారెడ్డి, కొండారెడ్డి పాల్గొన్నారు.

కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్టా

కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

కమనీయం.. రమణీయం.. సీతారాముల కల్యాణం

ప్రజాశక్తి-పుల్లంపేట

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం పుల్లంపేట మండలం రెడ్డిపల్లిపేట గ్రామంలో రొంపిచర్ల సుబ్బ నరసయ్య దంపతులు ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వేద పండితులు శివశర్మ, ఆత్రేయ ఆధ్వర్యంలో మంత్రోచ్ఛరణలు మధ్య కమనీయం రమణీయంగా నిర్వహించారు. కల్యాణ వేదికను పూలతో సుందరంగా అలంకరించి సీతా రామ లక్ష్మణ హనుమంతు ఉత్సవ విగ్రహాలను కొలువు తీర్చి కల్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. ముత్యాల తలంబ్రాలు జారవిడిచారు. కల్యాణం అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రొంపిచర్ల మురళి, నరసింహులు, నరసాపురం సుబ్బన్న, శివాజీ, ప్రేమ్ కుమార్, అనిల్ కుమార్, వేణు, నారాయణ, సుదర్శన్, కుటుంబ సభ్యులు గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

ఆర్‌టిసి కంట్రోలర్ లేక ఇబ్బందులు

ప్రజాశక్తి-గాలివీడు

మండల కేంద్రమైన గాలివీడు ఆర్‌టిసి బస్టాండులో కంట్రోలర్ లేకపోవడంతో బస్సులు సమయపాలన పాటించక గాడి తప్పుతున్నాయి. కంట్రోలర్ బస్టాండ్ పరిధిలో ఉంటే ఏ సమయానికి ఏ బస్సు వస్తుంది, ఎప్పుడు వెళుతుందో తెలుసుకునే అవకాశముందని ప్రయాణికులు చెబుతున్నారు. గాలివీడు బస్టాండ్ పరిధిలో 17 గ్రామాలు, 50వేల జనాభా ఉన్నా మండల కేంద్రంలో కంట్రోలర్ లేకపోవడంతో చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయి ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి ఏర్పడింది కానీ, ఆర్‌టిసి డిఎం గానీ, ఆర్‌ఎం గానీ, సిఐలు గానీ మండల బస్టాండ్‌ను తనిఖీ చేసిన దాఖలాలు చెబుతున్నారు. ఇప్పటికైనా ఆర్‌టిసి ఉన్నత అధికారులు వాహనాల రాకపోకలపై దృష్టి పెట్టి మండల కేంద్రాలను పరిశీలించాల్సిన బాధ్యత ఉందన్నారు.

ఎన్నికల పరిశీలకులుగా కవిత మన్నికేరి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

కవిత మన్నికేరి

తంబళ్లపల్లి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులుగా ఐఎఎస్ అధికారి కవిత మన్నికేరిని నియమించినట్లు ఇఆర్‌ఒ రాఘ వేంద్ర తెలిపారు. నియోజక వర్గం లో జరిగే ఎన్నికల పనుల ప్రక్రియను ఆమె పరిశీల కులుగా పర్య వేక్షిస్తారన్నారు. ఎన్నికలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా 8977949222కు ద్వారా తెలపాలని సూచిం చారు.

కెసిపల్లిలో టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-రామసముద్రం

ఇంటింటి ప్రచారంలో టిడిపి నాయకులు

మదనపల్లి అసెంబ్లీ టిడిపిఅభ్యర్థి షాజహాన్‌బాషా ఆదేశానుసారం మండలంలోని కుదురుచీమనపల్లి పంచాయతీలో మండల పార్టీ అధ్యక్షులు విజయకుమార్‌గౌడ్, మాజీ మండలపార్టీ అధ్యక్షులు కొండూరు నారాయణరెడ్డి, ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చేది ఉమ్మడి పార్టీనేనని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభ్యర్థి షాజహాన్‌బాషా 25వేల పైచిలుకు మెజార్టీతో గెలుపు ఖాయ మని అన్నారు. ఆరు గ్యారంటీ పథకాలతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెలుతుందని అన్నారు. ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హోరెత్తిస్తున్న ప్రచారాలు

తవళంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

వైసిపి అధికారంలోకొస్తే రాక్షస పాలనే

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల పరిధిలోని తవళం గ్రామంలో టిడిపి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం అభివృద్ధి కుంటుబడిపోయిందని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో గత ఐదు సంవత్సరాలగా భూకబ్జాలు, ఇసుక దందాలు, ప్రజలపై అధిక పన్నులతో అరాచక పాలన కొనసాగుతుందన్నారు. మరోసారి వైసిపికి ఓటు వేశారంటే రాష్ట్రంలో రాక్షస పాలన తాండవ మాడుతుందని, ప్రజల భవిష్యత్తు చిన్నాభిన్నమవుతుందని తెలిపారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. రాజకీయ అనుభవజ్ఞుడైన చంద్రబాబు అభివృద్ధికి నిదర్శనమని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో అన్ని రంగాలు అస్తవ్యస్తమయ్యాయని పేర్కొన్నారు. వ్యవ సాయ కార్మికులకు పూర్తిగా పనులు లేనటువంటి పరిస్థితి ఏర్పడిందని, గ్రామంలో ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని అన్నారు. చంద్రబాబు ఆణిముత్యాలు లాంటి సూపర్ సిక్స్ పథకాలను మినీ మేనిఫెస్టోలో ఇదివరకే ప్రకటించారని తెలిపారు. ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, పూర్ టు రిచ్, మహిళలకు ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, తల్లికి వందనం, ఆడ బిడ్డ నిధి, బిసిలకు రక్షణ చట్టం అమలు, నిరుద్యోగ భృతి వంటి పథకాలను ప్రకటించారని తెలిపారు. టిడిపి మేనిఫెస్టోకు ప్రజల్లో విశేష ఆదరణ లభిస్తున్నాదని అన్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషాకు ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మండ లాధ్యక్షులు రాజన్న, నాయకులు జగదీష్, శ్రీపతి, సుధాకర, మేష రామకృష్ణ, జయన్న, చంద్రాయుడు, తవళం సర్పంచ్ రెడ్డప్ప, మాజీ సర్పంచ్ రమణ, రఫీ, శ్రీనివాసులు రెడ్డి, రెడ్డెప్ప, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వైసిపి వర్గీయులతో రాంప్రసాద్‌రెడ్డి

ఒక్కసారి ఆశీర్వదించండి:'మండిపల్లి'

రాయచోటి: వచ్చే ఎన్నికల్లో తనను ఒక సారి ఆశీర్వదించండి మీ రుణం తీర్చు కుంటానుని టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా 14వ వార్డులో సుబ్బారెడ్డివీధి నుంచి ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికి తిరుగుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు నాయకులు, టిడిపి, జనసేన, కూటమి నాయకులు పాల్గొన్నారు.

100 కుటుంబాలు టిడిపిలో చేరిక

రామాపురం : మండలంలోని చిట్లూరు పంచాయతీ పాలన్నగారిపల్లెకు చెందిన వైసిపి నాయకులు ఉమ్మడి జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి రాచపల్లి ధర్మారెడ్డి, డీలర్‌రమేష్, మాలపల్లికి చెందిన వార్డు మెంబర్ రాములమ్మ వారి అనుచరుల ఆధ్వర్యంలో వంద కుటుంబాలు వైసిపి నుంచి టిడిపి లోకి రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు. టిడిపిలో చేరిన వారిలో రాజంపేట రెడ్డిగాపూర్, అన్వర్ కాసింకాసు, సర్దార్ షాన్‌బాషాతో పాటు వంద కుటుంబాల వారిని టిడిపి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే ప్రతి కార్యకర్తకు ప్రతి నిరుపేద కుటుంబాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మాజీ జడ్‌పిటిసి నాగ సుబ్బారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, నర్సారెడ్డి, మధనమోహన్‌రెడ్డి, టిడిపి నాయకులు రాచపల్లి సాయికుమార్‌రెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, దేవదర్శన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

టిడిపి చేరిన నాయకులతో కిషోర్‌కుమార్‌రెడ్డి

టిడిపిలో చేరిన వైసిపి నాయకులు

కలకడ: వైసిపి నాయకులు టిడిపిలో చేరినట్లు మాజీ ఎంపిపి శ్యామల కాంతారావు తెలిపారు. మండలంలోని కోన పంచాయతీ తిప్పిరెడ్డిగారిపల్లిలో వైసిపి నుంచి వార్డు మెంబెర్ భోజనపు రాజేశ్వరి, గోళ్ళ వెంకటరమణ, యనుగొండ రాజశేఖర్‌నాయుడు, యానుగొండ రామయ్య నాయుడు, కొత్తకోట అన్వర్ పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి సమక్షంలో టిడి పిలో చేరారు. కార్యక్రమంలో నాయకులు మాజీ జడ్‌వి టిసి తిరుపతి నాయుడు, కాంతారావు, బరకం శ్రీనివా సులురెడ్డి, మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు తెలిపారు.

ఓట్లను అభ్యర్థిస్తున్న నిస్సార్ అహ్మద్

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి : నిస్సార్

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే వైసిపిని గెలిపిస్తాయని మదనపల్లి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. మండలం పరిధిలోని బండ్లపై గ్రామంలోని దుర్గంవారిపల్లె, కాలనీ, బండ్లపై, ముష్టురు గ్రామంలోని చల్లావారిపల్లె, దిగువపల్లెలో ఎంపిపి నరసింహులు, మండల కన్వీనర్ సదాశివరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఆర్.ఐ రమణరెడ్డి, స్థానిక సర్పంచ్‌లు వెంకటరత్న, చంద్రాయుడు, ఎంపిటిసి వెంకటరమణ, నాయకులు చంద్రమెహన్, ఎంపిటిసిలు, నాయకులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు వారికీ అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. జగనన్న ప్రభుత్వంలో అందిన ప్రజాసేవ వివరాలతో కూడిన కరపత్రాలను అందిస్తూ మదనపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిస్సార్ అహ్మద్‌ను, రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథుంరెడ్డిని గెలిపించాలని కోరారు. పింఛన్ దారులకు వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే పింఛన్ అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానిదని గుర్తు చేశారు. టిడిపి, జనసేన, బిజెపి మూడు పార్టీలు కలిసి కూటమిగా ఏర్పడి వైసిపి ప్రభుత్వంపై పోటీ చేయడానికి వస్తున్నాయని, ప్రజలకు మంచి చేసిన జగన్మోహన్‌రెడ్డికి, వైసిపికి మద్దతు తెలిపి వైసిపి అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. మరల వైసిపి అధికారంలోకి రాగానే మదనపల్లి- నిమ్మనపల్లి డబుల్ రోడ్డు పనులు పూర్తి చేస్తామని, బహుధా ప్రాజెక్ట్ కు హంద్రీ నీవా జలాలను తీసుకొస్తామని తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్ రెడ్డి, వైస్ ఎంపిపి జయప్రకాశ్ రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ రామమోహన్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఆర్ఐ రమణారెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్‌రఫీ, సర్పంచ్ సుబ్రమణ్యం, మాజీ సర్పంచ్ రుకియానా బేగం, నాయకులు మస్తాన్, నూర్ మొహిద్దిన్ ఖాన్, నవాజ్, శశిధర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఆకేపాటి

అభివృద్ధికి పట్టం కట్టాలి: 'ఆకేపాటి'

ప్రజాశక్తి-వీరబల్లి

గడిచిన 58 కాలంలో వీరబల్లి మండల పేదలకు సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధి, గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి వైసిపి పట్టం కట్టాలని రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని గడికోట పంచాయతీ ఎడబల్లి, మాధవండ్లపల్లి, కస్పా, పీరయ్య గారిపల్లి, దళితవాడ, పాపిరెడ్డిగారిపల్లి, వేల్పులమెట్ట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి వైసిపిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాల ద్వారా పేదలను అన్ని రంగాల్లోనూ ముందుకు నడిపించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని కొనియాడారు. పేద కుటుంబాలకు చెందిన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి, వారి స్థితిగతులు మెరుగుపడేందుకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైసిపి యువ నాయకుడు మధన్‌రెడ్డి, మాజీ ఎంపిపి విజయభాస్కర్‌రెడ్డి, ఎంపిపి రాజేందర్‌నాథ్‌రెడ్డి, వీరనాగిరెడ్డి, లాయర్ పవన్ రెడ్డి, గంగిరెడ్డి, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనను ఆదరించండి:'గడికోట'

చిన్నమండెం : మండలంలోని దిగువగొట్టి వీడు, వండాడి గ్రామంలో గురువారం జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామంలోని జంగంపల్లి దళితవాడ, ముండ్లవారిపల్లి, గుట్టకిందపల్లి, కురవపల్లి, రామాపురం, దిగువగొట్టి వీడు, కమ్మపల్లి దళితవాడ, ఎగువబలిజపల్లిలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ 25 సంవత్సరాల సోత్రియం భూముల సమస్యను పరిష్కరించిన ఘనత తమ ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. గ్రామంలోని 1585 ఎకరాల భూముల క్రయవిక్రయాలకు పంతులు మంజూరు చేసి గ్రామ ప్రజలందరి మన్ననలు పొందామని అన్నారు. బలిజ కులాల సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం ఎంతకృషి చేసిందని అన్నారు. వైసిపి అమలు చేసిన నవరత్నాల పథకాలతో పేదలకు లబ్ధి చేకూరిందన్నారు. అమ్మఒడి, వైఎస్‌ఆర్ ఆసరా, వైఎస్ చేయూత, రైతు భరోసా, వృద్ధాప్య పింఛన్, పక్కా గృహాలు అర్హులందరికీ అందాయని అన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని అన్నారు. సంక్షేమ పరిపాలన అందాలన్నా, ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని చెప్పారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ వెంకటరమణ, ఎంపిటిసి నరసయ్యస్వామి, ఎంపిపి ఎజాస్ అలీఖాన్, బాబురెడ్డి , విశ్వనాథరెడ్డి, అంజనప్ప, రమణయ్య, రమణ, జయశంకర్‌రెడ్డి, పెద్దిరెడ్డి రెడ్డిబాబు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో శ్రీకాంత్‌రెడ్డి

తూతూ మంత్రంగా మండల సమావేశం

ముద్దనూరు : గ్రామాల్లోని సమస్యలపై చర్చించి వాటిని పరిష్కరించి గ్రామాలకు, ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు మూడు నెలలకు ఒకసారి మండల ప్రజా పరిష్యత్ కార్యాలయంలో ఎంపిడిఒ అధ్యక్షతన ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిసిటిలు,మండల అధికా రులతో సమావేశం నిర్వహిస్తారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిష్యత్ కార్యాల యంలో ఎంపిడిఒ చంద్ర మౌళీశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన మండల సమావేశం తూతూ మంత్రంగా ముగించారు. సమావేశానికి మండలాధ్యక్షులు, సర్పంచులు గైర్హాజర య్యారు. ఐదుగురు ఎంపిటిసిలు మాత్రమే హాజరయ్యారు. వైద్యం, పారిశుధ్యం, తాగునీరు, ఉపాధిలో చేపట్టిన అంశాలపై ఆయా శాఖల అధికారులు వివరించారు.

పైప్‌లైన్ లీకేజీకి మరమ్మతులు చేపట్టాలి

మైదుకూరు : జిల్లాలో ఈఏడాది వర్షాలు పడకపోవడంతో, కరువుతో ప్రాజెక్టులలో, చెరువులలో నీరు లేక తాగునీటి కూడా ఇబ్బందులు పడుతున్న తరుణంలో అధికారుల నిర్లక్ష్యంతో నీరు వృథా అవుతున్నదని రైతు సేవా సమితి అధ్యక్షుడు ఏవి రమణ అన్నారు. గురువారం స్థానిక ఇందిరమ్మ కాలనీ వద్ద బ్రహ్మం సాగర్ నుంచి రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టుకు వెళ్లే నీటి పైపు లైన్ లీకేజీ కావడంతో నీరు వృథా అవుతుందన్నారు. సంబంధిత శాఖ అధికారులు వెంటనే పైపులైనుకు మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

'పుట్టా' సమక్షంలో పలువురు చేరిక

ప్రజాశక్తి - మైదుకూరు

మండల పరిధిలోని జి.వి. సత్రానికి చెందిన సగర (ఉప్పర) సామాజికవర్గానికి చెందిన వైసిపి వార్డు సభ్యులు ఈశ్వరయ్య, శివ, మజ్జ రామయ్య, చెన్నయ్య, కుర్రకు పోలయ్య, ఎల్లయ్య, యాదయ్య వారి అనుచరవర్గం దాదాపు 35 కుటుం బాలు మైదుకూరు నియోజకవర్గ ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా పుట్ట సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ టిడిపికి ఓటు వేయాలన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలియజేశారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **టిడిపిలోకి 80 కుటుంబాలు చేరిక..** మండల పరిధిలోని ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆవుల సంజీవరెడ్డి, గూడా సుబ్బారెడ్డి, గూడా నరసింహారెడ్డి చిన్న ఆవల సంజీవరెడ్డి, మస్తాన్ రెడ్డి, ముస్తఫా రెడ్డి, వెంకట్ రెడ్డి, గురివిరెడ్డి, ఓబయ్య, రాము తదితరులు 80 కుటుంబాలు పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మండల అధ్యక్షులు యం.భీమయ్య, చిన్న గుర్రప్ప, నరసింహులు, పుట్టా ప్రసాద్, కటారి వీరన్న, సి వి ఎస్, నేట్లపల్లి మల్లిఖార్జున యాదవ్, మధుసూదన్ రెడ్డి, అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, కొనా సుబ్బారావు, లాలా నాయక్, లాయర్. చిన్నయ్య, కిషోర్, గంగరాజు పాల్గొన్నారు.

ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపుతాం: 'పుట్టా'

చాపాడు : రాబోయే ఎన్నికల్లో టిడిపిని ఆదరించి తనను గెలిపిస్తే మైదుకూరు నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసి చూపుతామని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని రాజువారిపేటలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండుఫాలుగా ఓటమి పొందానని ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి పరుస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్‌రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్‌రెడ్డి ,మాజీ ఎంపిపి గురివిరెడ్డి, నాయకులు వీరారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు

కనుమరుగైన చెరకు సాగు

- ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం కరువు
- బిల్లులు పెండింగ్‌లో పెట్టిన మయూర చక్కెర ఫ్యాక్టరీ
- రెండేళ్లుగా ఆసక్తి చూపని రైతన్నలు

ప్రజాశక్తి - చాపాడు

చెరకు పంట సాగుపై రెండేళ్లుగా రైతన్నలు ఆసక్తి కనపరచడం లేదు. నియోజకవర్గ వ్యాప్తంగా చెరకు సాగు గతంలోకంటే చాలా వరకు తగ్గిపోయింది. ముఖ్యంగా చాపాడు, ఖాజీపేట మండలాల్లో రైతులు చెరుకు సాగును చేపట్టేవారు. రెండేళ్ళుగా సాగుకు విరామం ప్రకటించారు. దీనికి కారణం ప్రోత్సాహకం అందకపోవడమేనని రైతులు పేర్కొంటున్నారు. నెల్లూరు జిల్లా పోదలకూరులోని మయూర చక్కెర ఫ్యాక్టరీ వారు సాగుకు అవసరమైన విత్తన చెరకును గతంలో ఉచితంగా సరఫరా చేసేవారు. రవాణా ఖర్చులతో టన్ను రూ.3వేలకు కొనుగోలు చేసేవారు. తరువాత విత్తన చెరకు సరఫరా చేయకపోవడంతో ఎకరాకు రూ.7 విలువ చేసే 3 టన్నుల చెరకు ఫించెలను రైతులు కొనుగోలు చేసి మరీ సాగు చేసి ఫ్యాక్టరీకి సరఫరా చేసేవారు. అయినా ఫ్యాక్టరీ వారు రైతులకు బిల్లులు పెండింగ్‌లో పెట్టడంతో బకాయిల కోసం నానా అవస్థలు పడ్డారు. దీంతో సాగుకు విరామం ప్రకటించారు. చెరకు పంటను ఒక ఏడాది సాగు చేస్తే మూడు సంవత్సరాల పాటు దిగుబడి వస్తుంది. చెరకు గడెలను కూలీలు కొద్దిగా పై భాగంలో నరకడం వల్ల ఆ పించె తిరిగి విత్తనంగా మారుతుంది. తద్వారా ఒకసారి సాగు చేసిన పంటను మూడు దఫాలుగా ఉపయోగపడుతుందని రైతులు పేర్కొంటున్నారు. చాపాడు మండలంలో రాజువారిపేట, అయ్యవారిపల్లె, తిమ్మాయపల్లె, నక్కలదిన్నె, పల్లవోలు గ్రామాల పరిధిలో గతంలో 500 ఎకరాల్లో చెరకు సాగు చేపట్టేవారు. ఖాజీపేట మండలపరిధిలో చెన్నముక్కపల్లె, కొత్తపేట, దుంపలగట్టు, ములపాక తదితర గ్రామాల్లో వెయ్యి ఎకరాల్లో సాగు చేపట్టేవారు. దువ్వూరు మండలం, మైదుకూరులో 100 ఎకరాల వరకు సాగు చేపట్టేవారు. ఫ్యాక్టరీ వారు విత్తనం ఉచితంగా సరఫరా చేసే సందర్భంలో దిగుబడి రాగానే పొలాల వద్దకు వచ్చికొనుగోలు చేయడంతో రైతులకు చాలా వరకు ఇబ్బందులు తొలిగేవి. గతంలో చెన్నూరు చక్కె ఫ్యాక్టరీ అందుబాటులో ఉన్నప్పుడు చాపాడు, ఖాజీపేట మండలాల పరిధిలోనే రెండువేల ఎకరాలలో సాగు చేపట్టేవారు. ప్రజాప్రతినిధులు చెరకు సాగు ను ప్రోత్సహించేందుకు సహకారం అందించాలా కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.

ఐఐటి, జెఇఇ మెయిన్‌లో 'బీరం' విద్యార్థుల ప్రతిభ

ప్రతిభ సాధించిన విద్యార్థులతో బీరం విద్యా సంస్థల యాజమాన్యం

ప్రజాశక్తి -ఖాజీపేట

మండలం పరిధిలోలోని కొత్త నెల్లూరు సమీపంలోని బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల విద్యార్థులు జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో తమ సత్తా చాటారు. గురువారం విడుదలైన జెఇఇ ఫలితాల్లో విజయఢంకా మోగించారు. 99 శాతంపైగా ఏడుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 72 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వి. సాత్విక - 99.62, పి. లక్ష్మీ గణేష్ - 99.53, సి. విష్ణువర్ధన్ -99.46, జి. నాగ దత్తేశ్వర కుమార్ - 99.32, కె. లవన్ కుమార్ - 99.23, పి. కేధర్‌నాథ్ - 99.13, కె.సుమంత్ రెడ్డి - 99.12 శాతంతో ఆల్ ఇండియా స్థాయిలో బీరం శ్రీధర్ రెడ్డి కళాశాల కీర్తిని ఇనుమడింపజేశారు. ఈ విజయోత్సాహంలో కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, చైర్ పర్సన్ సరస్వతమ్మ మాట్లాడుతూ కళాశాల స్థాపించిన అతి తక్కువ కాలంలోనే మొదటి బ్యాచ్‌లోనేగాక రెండవ బ్యాచ్‌లోనూ ర్యాంకులు సాధించామన్నారు. భవిష్యత్తులోనూ ర్యాంకుల పరంపర కొనసాగుతుందని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు. బీరం కళాశాల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ ర్యాంకులు సాధించిన విద్యార్థులు జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో ప్రతిష్టాత్మకమైన ఎన్ఐటి, ఐఐటిలో సీట్లు సాధిస్తారని, బీరం కళాశాల ఐఐటి, నీట్ ర్యాంకులకు బ్రాండ్‌గా మారిందని తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. బీరం కళాశాల అత్యున్నతమైన విద్యా ప్రమాణాలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఈ ఏడాది కడప నగరంలో బ్రాంచ్‌ను స్థాపించామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ హేమచందర్ మాట్లాడుతూ తమ విద్యార్థులు ఇటువంటి అత్యున్నత విజయాలు సాధించడానికి తమ విద్యాసంస్థల్లో ఒక నిర్దిష్ట ప్రణాళికను రూపొందించామని చెప్పారు. హై స్కూల్ స్థాయి నుంచే ఐఐటి, నీట్ వంటి పోటీ పరీక్షలకు ముందస్తు స్థాయిలో విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నామని తెలిపారు. దాని కారణంగానే ఇంత గొప్ప ఉన్నత ర్యాంకులు సాధించగలుగుతున్నామని వారు తెలిపారు.

21వ డివిజన్‌లో మాధవి ప్రచారం

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి కడప నియోజకవర్గ అభ్యర్థి మాధవి గురువారం 21వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంఎల్ఏగా గెలిపిస్తే కడపలో నాణ్యమైన రోడ్డు వేస్తామని పేర్కొన్నారు. రోడ్డు సదుపాయం లేని చోట్ల రోడ్డు వేస్తామని తెలిపారు. అసౌకర్యంగా ఉన్న రోడ్లకు మరమ్మతులు చేస్తామని చెప్పారు. ఎలాంటి పదవి లేని సమయంలో రవీంద్ర నగర్‌లో బుగ్గవంకపై కొత్త బ్రిడ్జి నిర్మించి ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించామన్నారు. కార్యక్రమంలో నాయకులు కె.శ్రీనివాసులు, అనిల్, శివశంకర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ఫకృద్దీన్, చక్రి, కృష్ణ, సుబ్బరాయుడు, హనీఫ్, సాయి, సునీత పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాధవి

పదవతరగతి విద్యార్థులతో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

శ్రీ భాష్యం విద్యార్థుల హవా

ప్రజాశక్తి - కడప అర్బన్

పదవతరగతి పరీక్ష ఫలితాల్లో శ్రీ భాష్యం పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రిన్సిపల్ నాగసుబ్బారెడ్డి తెలిపారు. ఆర్.రెడ్డి రోహిత్ యాదవ్ 594 మార్కులు సాధించి సిటి టాపర్‌గా నిలిచారని పేర్కొన్నారు. పూజిత రెడ్డి 690, వేదశ్రీరెడ్డి 585, ఫౌజియా 579 మార్కులు సాధించారని చెప్పారు. 45 మంది విద్యార్థులో 20 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని తెలిపారు. విద్యార్థులను, అధ్యాపకలు, తల్లిదండ్రులను అభినందించారు.

నిరుద్యోగ యువతకు పెద్దపీట

ప్రజాశక్తి - వేంపల్లె

డక్కా రమేష్

పులివెందుల నియోజకవర్గంలో 2024 ఎన్నికల్లో టిడిపిదే హవా కొనసాగుతుందని బిసి సెల్ ప్రధాన కార్యదర్శి డక్కారమేష్ తెలిపారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపికి ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయడంతో పాటు బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డిని ఎమ్మెల్యేగా చేసేందుకు ప్రజలు సిద్ధంగా పులివెందుల ప్రజలు ఉన్నట్లు చెప్పారు. సోషల్ మీడియా పిలుపుతోనే బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి నామినేషన్‌కు ప్రజలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరు అయినట్లు చెప్పారు. పులివెందులలో జరిగిన సిఎం సభ జనాలు లేక వెలవెల పోయిందని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి టిడిపి పార్టీ అనేక పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. నిరుద్యోగ యవత కోసం పరిశ్రమలు నెలకొల్పి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు టిడిపి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వ పాలనలో పరిశ్రమలు ఏర్పాటు చేయక పోవడంతో యవతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయినట్లు చెప్పారు. ప్రజలకు లబ్ధి చేసేందుకు టిడిపి పార్టీ సూపర్ సిక్స్ పథకాలను మేనిఫెస్టోలో పెట్టినట్లు చెప్పారు. టిడిపి అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ఉంటాయని చెప్పారు. బిటెక్ రవి ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు రైతన్నల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టినట్లు చెప్పారు. గత టిడిపి ప్రభుత్వం పాలనలో పులివెందులకు నీరు తెప్పించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, పులివెందుల రైతన్నల సమస్యలు పరిష్కారం కోసం మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

'పది'లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక తలిశెట్టి శేషమ్మ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పదోతరగతి పరీక్షల్లో ప్రతిభ కనపరిచినట్లు పాఠశాల హెచ్ఎం నారాయణమ్మ తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. పదోతరగతిలో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి పాఠశాలకే తలమానికంగా నిలచారని హెచ్ఎం చెప్పారు. నాగ రిషిత, ఐశ్వర్య 586 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. ఇషితా 576,జయశ్రీ 574 మార్కులు సాధించినట్లు చెప్పారు.

అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బిజెపిని గద్దెదించాలి : సిపిఎం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

కార్పొరేటర్లకు దేశ సంపదను దోచిపెడుతూ ప్రజలపై భారాన్ని మోపుతూ సామాన్యుడు నడ్డి విరుస్తున్న బిజెపిని గద్దెదించాలని జమ్మలమడుగు పట్టణకార్యదర్శి జి.ఏసుదాసు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో సార్వత్రిక ఎన్నికలపై ఎన్నికల ప్రణాళిక కరదీపికను, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అజెండానే తమ జెండా సిద్ధాంతమన్నారు. విభజన తర్వాత పదేళ్ల నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రత్యేక హోదా ఇవ్వకుండా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మన రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తూనే ఉందన్నారు. కార్పొరేటర్లతో కుమ్మక్కై దేశ సంపదను దోచి పెడుతూ, మరోపక్క ప్రజలమీద భారాలను మోపుతూ నడ్డివిరుస్తుందని చెప్పారు. సామాజిక న్యాయానికి తూట్లు పొడవడంలో బిజెపి ప్రభుత్వం తలమునకలైందన్నారు. ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటీకరించి రిజర్వేషన్లకు ఎసరు పెట్టిందన్నారు. ప్రయివేటీకరణతో విద్యా వైద్యం రంగాలకు దళితులు గిరిజనులు, పేదలు దూరమయ్యారని చెప్పారు. మన రాష్ట్రంలో వైసిపి,టిడిపి ప్రభుత్వాలు సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి న్యాయంగా వారికి రావాల్సిన వాటాకు కూడా కోత పెడుతున్నాయన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన మతతత్వ బిజెపిని, టిడిపి, జనసేన కూటమిని, నిరంకుశ వైసిపిని ఓడించి, పేదలకు అందుబాటులో ఉండే ఇండియా కూటమిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు దాసరి విజయ్, ఆల్ ఇండియా ఎస్‌టి ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు ఎరుకల గిడ్డప్ప, అబ్రహం, మున్నా, వెంకటయ్య, దస్తగిరి, వినయ్ పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్‌రెడ్డి

అభివృద్ధిని చూసి ఓటేయండి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

అభివృద్ధిని చూసి ఓటేయాలని ప్రొద్దుటూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని దొరసానిపల్లెలో పాతకోట బలరామిరెడ్డి, అరవ ఈశ్వరమ్మ అరవ మునివర ఆధ్వర్యంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో నిరుపేదలు అభివృద్ధి చెందారని చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఆయన ఇంటింటికి వెళ్లి వైసిపి అందించిన సంక్షేమ పథకాలు ప్రొద్దుటూరులో చేసిన అభివృద్ధిని వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి జరగాలంటే వైసిపి అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు రాచమల్లు రమాదేవి, యువ నాయకులు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి,ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, వైఎస్ఆర్‌సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షేమ పాలన జగన్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన ఎపి చరిత్రలో సరికొత్త అధ్యాయమని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కితాబునిచ్చారు. గురువారం పట్టణంలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందిస్తూ గత ఐదేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సంక్షేమ పాలన జగన్‌తోనే సాధ్యమన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో అనేక సంక్షేమ పథకాలను అమలు పేదలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డిని కొనియాడారు.కార్యక్రమంలో వైసిపి అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షుడు ఖలీల్‌అహ్మద్, వైసిపి బి.కొత్తకోట టౌన్ కన్వీనర్ సిఆర్ చిన్నికృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ కంచి కల్యాణ్ కుమార్ రెడ్డి, హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కంచి బలరాం రెడ్డి, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్‌బాషా, సచివాలయ కన్వీనర్ జీవి రామకృష్ణ పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

- పులివెందుల అసెంబ్లీ టిడిపి అభ్యర్థి బి.టెక్ రవి

ప్రజాశక్తి-చక్రాయపేట

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందని పులివెందుల తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బిటెక్ రవి పేర్కొన్నారు. గురువారం చక్రాయపేట మండలంలోని ఆవుల వాండ్లపల్లె, ఆంజనేయ పురం, తిమ్మా రెడ్డి గారి పల్లె, యార్ల వాండ్లపల్లె, పాత హరిజనవాడ, రాజీవ్ నగర్, చక్రాయపేట మెయిన్ రోడ్డులలో బీటెక్ రవితో పాటు ఆయన సతీమణి మా రెడ్డి లతా రెడ్డి, కుమారుడు రామ్ రెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. మాజీ ఎంపిటిసి కర్నాటి రేవతి రెడ్డి, లోకనాథ్ రెడ్డి, ముని రెడ్డి, ముళ్ళ మహమ్మద్ గౌస్, పాలగిరి మహబూబ్‌బాషా, నాగేంద్ర, రెడ్డయ్య, కాలేషా గౌస్ , షేక్ షామీర్, బావ ఒలి, హయత్, షబ్బీర్, జిల్లా మైనార్టీ ప్రతినిధి ముల్లారహమతుల్ల ఆధ్వర్యంలో బానసంచాలు పేలుస్తూ చక్రాయపేట గ్రామం విస్తృతంగా ప్రచారం చేశారు. యార్ల వాండ్ల పల్లెలో సుబ్బయ్య, చిన్న గంగయ్య, ప్రసాదు, లక్ష్మయ్య, రఘురాం, గంగరాజు, ఓబులమ్మతోపాటు 20 కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా బీటెక్ రవి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచితం బస్సు, స్కూల్ కి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15 వేలు, ప్రతి రైతుకు ఏడాదికి రూ. 20 వేలు, యువతలకు 20 లక్షల ఉపాధి అవకాశాలతో పాటు నెలకు రూ. 3 వేల నిరుద్యోగ భృతి, పథకాలు గురించి వివరిస్తూ ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో ఉన్న మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలోకి ఆహ్వానిస్తున్న బి.టెక్ రవి

రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

- పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

కేంద్రంలో కానీ, రాష్ట్రంలో కానీ రైతు రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీకే సాధ్య మని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాల వల్ల రాష్ట్రంలో రైతులు అప్పుల ఊబిలో కూరు కుపోయి ఆత్మహత్యలు చేసుకొంటున్నట్లు చెప్పారు. కనీస మద్దతు ధరకు చట్ట బద్ధత కల్పించమని అడిగినందుకు మోడీ ప్రభుత్వం రైతుల మీద కాల్పులు జరిపించిందని చెప్పారు. రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ జాతీయ స్థాయిలో 3వ స్థానంలో ఉండగా కౌలు రైతులు ఆత్మహత్యల్లో 2వ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. జగన్ ప్రభుత్వంలో పంటల భీమా, ఇన్ పుట్ సబ్సిడీ సకాలంలో అందడం లేదన్నారు. జగన్ ప్రభుత్వంలో డ్రిప్ ఇరిగేషన్ మూలన పడిందని తెలిపారు. సున్నా వడ్డీ పథకానికి సున్నం పెట్టడంతో పాటు పావలా వడ్డీ పథకానికి పాడె కట్టిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వస్తే రూ. 2 లక్షల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తుందని చెప్పారు. వ్యవసాయ పరికరాల మీద జిఎస్‌టి తొలగిస్తుందని చెప్పారు. మోడీ, జగన్ ప్రభుత్వాలు దుష్మాన్ పార్టీలు అన్నారు. కాంగ్రెసు పార్టీ రైతు మిత్ర పార్టీనని అన్నారు. వ్యవసాయం పండుగ చేయా లన్నదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు. రైతులకు ఎగుమతి-దిగుమతి విధానాన్ని రూపొందిస్తోందని అన్నారు. కాబట్టి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

వైసిపి ప్రభుత్వాన్ని కూలదోయడానికి ప్రజలు సిద్ధం

ర్యాలీలో ప్రజలకు అభివాదం తెల్పుతున్న టిడిపి అభ్యర్థి

ప్రజాశక్తి-కమలాపురం

వైసిపి జగన్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి పేర్కొన్నారు. కమలాపురం టిడిపి అభ్యర్థిగా పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి నామినేషన్ దాఖలు చేసి రిటర్నింగ్ అధికారి గణేష్ కుమార్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం మీడియాతో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ కమలాపురం అభ్యర్థిగా యువకుడు, ఉత్సాహవంతుడు పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి నామినేషన్ వేశారు. ఇప్పటికే వైసిపి ప్రభుత్వాన్ని కూలదోయాలని ఆంధ్రా ప్రజలు కంకణం కట్టుకున్నారని తెలిపారు. అనంతరం అసెంబ్లీ అభ్యర్థి పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ ముందుగా నామినేషన్ పర్వానికి వేలాదిగా తరలివచ్చిన అభిమానులకు, నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు.టిడిపి విజయానికి మరో 18 రోజులే గడువన్నారు, త న విజయానికి మీ అందరి సహకారం కావాలి ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడు ఒక సైనికుడిగా పని చేసి జగన్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో టిడిపి మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సిఎం సొంత జిల్లాలో వైసిపికి బీటలు వారాయి నిరుద్యోగ యువతతో పాటు అన్ని సామాజిక వర్గాలకు వైసిపి ప్రభుత్వం మీద వ్యతిరేకత ఉందని తెలిపారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించే చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడం మన బాధ్యత అని తెలిపారు. పార్లమెంట్ అభ్యర్థిగా భూపేష్ రెడ్డిని, కమలాపురం శాసనసభ అభ్యర్థిగా తనను అత్యధిక మెజారిటీతో మీరు ఓటు వేసి ఇతరులతో ఓటు వేయించి గెలిపించాలని తెలియజేశారు.

ఘనంగా పీఠాధిపతి సగిలిప్రకాష్ 40వ వార్షికోత్సవం

ప్రజాశక్తి-కలసపాడు

మండలంలో మహానందిపల్లి గ్రామానికి చెందిన మేత్రాసన బిషప్ సగిలి ప్రకాష్ 40వ వసంత వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలసపాడు విచారణలో హైదరాబాద్‌కు చెందిన ఆర్చ్ బిషప్ పూల అంథోని, వరంగల్ పీఠాధిపతులు ఉడుముల బాల, ఏలూరు బిషప్, పాలిమేర జయరావు, శ్రీకాకుళం బిషప్ విజయకుమార్, కర్నూల్ బిషప్ గోరంట్ల జ్వనేష్, నల్గొండ బిషప్, దానం కుమార్, వికర్ జనరల్ బెంగళూరు సి.ఫ్రాన్సిస్ కడప మేత్రాస్తున గురువులు సుమారు 200 మంది కన్యా స్త్రీలతో అత్యంత వైభవంగా జరిగింది.ఆర్‌టిసి బస్టాండ్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత సగిలి భజన పుల్లయ్య అక్కల్ రెడ్డిపల్లె మరియమాత కోలాటం బృందం, చక్కగా శాస్త్రీయ నృత్యాలతో కొత్తపల్లి మనోహర్ గురువులకు స్వాగతం తెలిపారు.అంథోని మాట్లా డుతూ కలసపాడు విచారణలో ఆధ్యాత్మిక గురువులుగా సగిలి ప్రకాష్ ఎన్నిక కావడం ఎంతో గొప్ప విశేషమని తెలిపారు.

నేటి నుంచి సోమాపురంలో విగ్రహ ప్రతిష్ఠాపన

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని సోమాపురం గ్రామంలో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీరామచంద్ర ప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. శుక్రవారం గణపతి పూజతో ప్రతిష్ఠ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. 27న యం త్రాభిషేకాలు, ప్రధాన హోమం, గ్రామోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. 28న ఆదివారం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే సీతారామ కల్యాణం నిర్వహి స్తున్నట్లు వారు తెలిపారు. ప్రతిష్ఠ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

దుంపలగట్టు అంకాలమ్మ తిరుణాల ప్రారంభం

ప్రజాశక్తి -ఖాజీపేట

మండల పరిధిలోని దుంపలగట్టు గ్రామంలో కొలువై ఉన్న శ్రీశ్రీ మహాకాళి అంకాలమ్మ అమ్మవారి తిరుణాల గురువారం ఘనంగా మొదలైంది. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించు కోవడానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ, మంచి నీటి పాకెట్లను భక్తులకు అందజేశారు. దాత కీ. శే .రెడ్యం చెంచిరెడ్డి కుమారులు కృష్ణా రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవి శంకర్ రెడ్డి మిత్ర బృందం రెడ్యం సుబ్బారెడ్డి, నాగ సుబ్బారెడ్డి చలి వేంద్రం ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని 1వ డివిజన్ పాత కడపలో ఉన్న జడ్‌పి ఉన్నపాఠశాలలో పదవతరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ చూపారని ప్రధానోపాధ్యాయులు విశ్వభారతి తెలిపారు. 72 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 50 మంది ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. ఒక విద్యార్థికి 528 మార్కులు వచ్చాయని చెప్పారు. 500పైగా మార్కులు నలుగురు విద్యార్థులు సాధించారని తెలిపారు.

దేవాంగుల బిడ్డను మున్సిపల్ చైర్మన్‌గా చేస్తా

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

రాబోయే ఎన్నికల్లో తనకు మద్దతిచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే అనంతరం వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో దేవాంగుల బిడ్డను మున్సిపల్ చైర్మన్‌గా చేసే బాధ్యత తనదని ఎంఎల్‌ఏ రాచమల్లు ప్రసాదరెడ్డి అన్నారు. గురువారం దేవాంగ కులబాంధవుల వార్షికోత్సవ సన్నాహక సమావేశం నిర్వహించారు. సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలోని చంద్రబాబు పాలనకు ఇప్పుడు జగన్ పాలనకు వ్యత్యాసం గమనించాలని పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలో గతంలో వరదరాజులరెడ్డి పాలనకు రాచమల్లు పాలనకు తేడా చూడాలన్నారు. తేడాలను నిశితంగా గమనించి అభివృద్ధి సంక్షేమం అందించే వ్యక్తికి ఈ సారి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. అధికారంలోకొచ్చాక పేదరికాన్ని ప్రామాణికంగా తీసుకొని ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని అందించామని ఒక్కో ఇంటికైతే గరిష్ఠంగా తొమ్మిది రకాల పథకాలు అందాయన్నారు. చంద్రబాబు తన జీవితంలో చేనేతలను ఉపయోగించుకున్నాడే తప్ప చేనేతలకు ఏమీ చేయలేదన్నారు. తాను పట్టణంలోని రోడ్లన్నీ అందంగా తయారు చేశానని తన ప్రత్యర్థి వరద కార్యాలయం ఉన్న రోడ్డును కూడాఅందంగా తయారు చేసి గురు దక్షిణయిచ్చి రుణం తీర్చుకున్నానన్నారు. ఉత్తచేతుల్తో ఎవరినీ పంపించలేదన్నారు. 89 ఏళ్ల వయస్సులో ఉన్న వరదరాజులరెడ్డికి నిలబడేందుకే శక్తిలేదు కానీ ప్రొద్దుటూరును అభివృద్ధిలో పరిగెత్తిస్తాననడం హాస్యాస్పదం అన్నారు.

జెఇఇ మెయిన్స్‌లో మెరిసిన 'సాయి'

ప్రజాశక్తి-రాయచోటి/రాజంపేట అర్బన్

ప్రభుత్వం విడుదల చేసిన జెఇఇ మెయిన్స్‌లో రాయచోటికి చెందిన మురికినాటి సాయి దివ్యతేజరెడ్డి రాయలసీమ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. రాయచోటి మండలం చెన్న ముక్కపల్లెకు చెందిన మురికినాటి శ్రీనివాసులురెడ్డి (టీచర్), సాయి ప్రసన్న దంపతుల కుమారుడు సాయిదివ్య తేజరెడ్డి ఆల్ ఇండియా లెవెల్‌లో 15వ ర్యాంకు సాధించారు. 300కు 300 మార్కులు సాధించి 100 పర్సంటైల్ సాధించారు. హైదరాబాద్‌లోని ఆకాష్ జూనియర్ కాలేజీలో శిక్షణ పొందిన సాయిదివ్యతేజరెడ్డి జెఇఇ మెయిన్స్‌లో అత్యుత్తమ ప్రతిభ చాటడంతో పలువురు రాయచోటి వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సాయి దివ్యతేజరెడ్డి

సత్తా చాటిన రీజెన్సీ నలంద విద్యార్థి

జెఇఇలో రాజంపేట రీజెన్సీ నలంద విద్యార్థి 95 శాతం మార్కులు సాధించి సత్తా చాటినట్లు కళాశాల సిఇఒ విజయ్ చందు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ కళాశాల విద్యార్థి మూరి ఈశ్వర్ ఈ ఘనత సాధించడం పట్ల కళాశాల చైర్మన్ డాక్టర్ జివిఎన్.నాయుడు, ప్రిన్సిపల్ సుబ్బరాయుడు, అధ్యాపక బృందాన్ని అభినందించినట్లు తెలియజేశారు.

మూరి ఈశ్వర్

నిరుపయోగంగా పశువుల తాగునీటి తొట్లు

కేతవరం వద్ద నిరుపయోగంగా ఉన్న పశువుల నీటి తొట్టి

ప్రజాశక్తి - చాపాడు

వేసవిలో పశువులకు తాగునీటి కొరత లేకుండా చూసేందుకు ఆరేళ్ల క్రితం ఉపాధి హామీ పథకం ద్వారా అన్ని గ్రామాల్లో నీటి తొట్లు నిర్మించారు. అవి ప్రస్తుతం నీరు నింపక పోవడంతో నిరుపయోగంగా మారుతున్నాయి. ఉపాధి హామీ పథకం నిధులతో వీటినినిర్మించి పంచాయతీలకు వీటి నిర్వహణ బాధ్యత అప్పగించారు. పంచాయతీలు వీటి నిర్వహణ గాలికి వదిలివేయడంతో పశువులకుఏమాత్రం ఉపయోగపడటం లేదు. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన తొట్లు నిరుపయోగంగా మారుతున్న అధికారులు పట్టించుకోకపోవడం దారుణం. చాలా గ్రామాల్లో నీటి తొట్లను మంచి నీటి పథకాల సమీపంలో నిర్మించారు. అలా నిర్మించడానికి ముఖ్య ఉద్దేశ్యం నీరు నింపడానికి ప్రత్యేకంగా కూళీలు అవసరం ఉండదని భావించారు. మంచినీటి పథకం నుంచి తొట్టిలోకి పైపులైన్ మాత్రం ఏర్పాటు చేశారు. వీటి సంరక్షణ బాధ్యత ఎవ్వరికి అప్పజెప్పక పోవడంతో పట్టించుకునేనాథుడు లేడు. ఒకవేల నీరు నింపిన్నప్పట్టికి అవి ఎక్కువ రోజులు నిల్వ ఉండటం వలన పాచి పట్టి నీరు దుర్వాసన వస్తున్నది. కొన్ని గ్రామాల్లో నీరు నింపక ఖాళీగా ఉన్నాయి. రెండు మూడు గ్రామల్లో మాత్రమే ఈ నీటితొట్లు ఉపయోగంలో ఉన్నాయి. ఉపాధి హామీ పథకంలోని నిధులను రూ.10 వేలు ప్రతి గ్రామానికి మంజూరు చేసి ఈ నీటి తొట్లను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా వేసవిలో పశువులకు, పక్షులకు నీటి సమష్య రాకుండా చూసే లక్ష్యంతో వీటిని నిర్మించారు. ఉద్యేశ్యం మంచిదే అయినప్పట్టికి నిర్వహణ బాధ్యత లేకపోవడంతో ఇవి వృథాగా మారాయి. ఇప్పటికైనా ఉపాధి కూళీల సంరక్షణలో లేదా పంచాయతీల పరిధిలో నీటి తొట్లను పరిరక్షిస్తే ఉపయోగకరంగా ఉంటుంది. వారంలో రెండుసార్లు తొట్టిని శుభ్రం చేసి నీటిని నింపితే చాలా ఉపయోగకరంగా మారతాయి. మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు వీటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంది. లేదంటే ప్రభుత్వ ధనం సుమారుగా లక్షల రుపాయలు వృథాగా పోక తప్పదు.

అస్తవ్యస్తంగా భూగర్భ డ్రెయినేజీ పనులు

ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండల కేంద్రమైన సింహాద్రిపురంలో ఏర్పాటు చేసిన భూగర్భ డ్రెయినేజీ పనులు అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు రూ.12 కోట్ల వ్యయంతో భూగర్భ డ్రెయినేజీ పనులను ప్రారంభించారు. పనులు చాలా చోట్ల అసంపూర్తిగా ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ ఏర్పాటులో భాగంగా కాలువలను ఏర్పాటు చేశారు. అయితే చేసిన మ్యాన్ హోల్స్ చాలాచోట్ల విరిగి డ్రెయినేజీ కాలువలలో పడిపోయాయి. మురుగునీరు సరఫరా క్రమంగా కాకపోవడంతో నీరు నిల్వ ఉంటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని కారణంగా దోమల సైతం అధికమయ్యాయని స్థానికులు చెబుతున్నారు. పనుల నిర్వహణలో తీవ్ర కారణంగా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పనులను త్వరగా పూర్తిచేసి ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై ఆర్డబ్ల్యూఎస్ ఎఇ శివారెడ్డిని వివరణ కోరగా పనులు కేవలం 50 శాతం మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పనులు త్వరలోనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. విరిగిన మాన్యువల్ స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తామని తెలిపారు.

కాలువలో విరిగిపడిన మ్యాన్ హోల్స్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజినల్ కార్యాలయం
Union Bank of India (A Government of India Undertaking)
21/58, బిఎస్ఎన్ఎల్ కాంపౌండ్ వద్ద అనెక్స్ బిల్డింగ్, హెడ్ పోస్ట్ ఆఫీసు ప్రక్కన, ట్రంకు రోడ్డు, కడప-516001, ఎ.పి.
శాఖ ఇ మెయిల్ : ubin0561631@unionbankofindia.bank,
సంప్రదించాల్సిన నెం.: 7386882666

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క (రూల్ 8(1))
స్వాధీనత నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొండూరు రైల్వే శాఖ (61630), అన్నమయ్య జిల్లా యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలతో 29.01.2024న డిమాండ్ నోటసును జారీ చేయడమైనది. పిలువబడిన రుణగ్రహీతలు 1. శ్రీ.తాటిగొట్ల మోహన్‌రాజు, తండ్రి.తాటిగొట్ల గురుస్వామి రాజు, నివాసం : 7/757-5-1, బి.వినాయక నగర్, కోడూరు, రైల్వే కోడూరు, అన్నమయ్య జిల్లా-516101, నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి ఉన్న రూ.30,09,677.00/- (ముప్పై లక్షల తొమ్మిది వేల ఆరు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఖర్చులతో నోటీసు స్వీకరించిన 60 రోజులలోగా ఈ మొత్తాన్ని చెల్లించవలసిందిగా కోరడమైనది.
రుణగ్రహీతలు మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందువన, రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువగల సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతని సంక్రమించిన అధికారాలతో క్రింద వివరించిన స్థిరాస్తులను దిగువసంతకందారుడు 23.04.2024న స్వాధీనపరుచుకున్నారు.
ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు లావాదేవీలు జరుపదలచిన వారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోడూరు రైల్వే శాఖకు బకాయి మొత్తాన్ని చెల్లించిన పిమ్మటనే లావాదేవీలు జరుపవచ్చును.
రుణగ్రహీతలు జాగ్రత్త ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్ విడిపించుకొనుటకు వీలైనంత సమయంలో చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు అహ్వానించడమైనది.
సెక్యూర్డ్ అసెట్స్ యొక్క వివరణ:
కోడూరు, కొత్త కృష్ణానగర్, సర్వేనెం.729/2ఎ & 729/2 లో సంజీవ సాయి గ్యాలెక్సీ అపార్టుమెంట్ యొక్క నాలుగవ అంతస్తుపై మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ ఫ్లాట్ నం.302 కొలత 1000 చ.అ.లు. (కామన్ ఏరియాతో సహా) మరియు యుడిఎస్ కొలత 22.86 చ.గ.లు. మరియు అపార్టుమెంట్ హద్దులు :
తూర్పు: సి. పృథ్వీ రాజు ఇల్లు, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: ఎన్.చెంగమ్మ మరియు అరుణ సైట్, దక్షిణం: జయచంద్రరాజు ఇల్లు మరియు సుబ్బరాజు సైట్

తేది: 23.04.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : కడప. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరఫున

ఎంపీ, ఎమ్మెల్యేకు ఓటుతో బుద్ధి చెప్పండి

- ఆది, భూపేష్‌రెడ్డి పిలుపు

ప్రజాశక్తి జమ్మలమడుగు రూరల్

కడప పార్లమెంట్ సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డిని, జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని మే 13న ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి, ఎంపీ అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం స్థానిక పాత బస్టాండ్ నుంచి ఆదినారాయణరెడ్డి నామినేషన్ ప్రక్రియ ముగిసిన అనంతరం కూటమి ఆధ్వర్యంలో భారీగా ర్యాలీని చేపట్టారు. సాయిరాం థియేటర్ వద్ద సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ హత్యలు చేసే వారిని, భూ కబ్జాలు, కమిషన్లు, దోపిడీ చేసేవారిని వచ్చే ఎన్నికల్లో ఎన్నుకోవద్దన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గాన్ని గత 15 సంవత్సరాల్లో రేసుగుర్రం లెక్క అభివృద్ధి చేశానన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఈ ఐదేళ్లలో ఏమైనా అభివృద్ధి చేశాడని ప్రశ్నించారు. పార్లమెం టులో జిల్లా సమస్యల పైన ఏ ఒక్కరోజు కూడా ప్రశ్నించని అవినాష్ రెడ్డి కావాలా.. భూపేష్ రెడ్డి కావాలో నిర్ణయిం చుకోవాలని ప్రజలకు తెలిపారు. ప్రజా రంజక పాలన కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు, పవన్‌కల్యాణ్, మోడీ నాయకత్వాన్ని మీ ఓటుతో బలపరచాలని వారు సూచించారు. కార్యక్రమంలో జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం, కొండాపురం, ముద్దనూరు, ఎర్రగుంట్ల మండలాల నుంచి కూటమినాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.

మాట్లాడుతున్న ఆదినారాయణరెడ్డి

తనిఖీలు చేస్తున్న జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం అధికారులు

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

- జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రభుత్వ మద్యం దుకాణాలలో పనిచేసే సిబ్బంది రూల్స్‌ను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నమయ్య జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం నోడల్ అధికారి చంద్రనాయక్ సంభందిత సిబ్బందిని హెచ్చరించారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం రాజంపేట పట్టణంలోని వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం నడుచు కోవాలన్నారు. మద్యం నియంత్రణ కోసం జిల్లాలోని మద్యం డిపోతో పాటు ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ ఎప్పటి కప్పుడు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకెలుతున్నట్లు తెలిపారు. సంభందిత రిజిస్టర్ ల ద్వారా నిల్వగల స్టాకును సిబ్బంది సహాయంతో నిశితంగా పరిశీలించారు. అలాగే ముందు రోజు అమ్మగా వచ్చిన నగదు సకాలంలో సంభందిత బ్యాంక్ ల నందు జమ చేస్తున్నారా లేదా అనేది కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలలో ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ జయసింహ, ఎక్సైజ్ ఎస్ఐ రామకృష్ణ శాస్త్రి, పోలీస్ ఎస్ఐ గాయత్రి, జిఎస్‌టిఒ అధికారితో పాటు టీం సభ్యులు సుధాకర్, విజయ్, రెడ్డి నాయక్ పాల్గొన్నారు.

1 నుంచి క్రికెట్ సమ్మర్ క్యాంప్

ప్రజాశక్తి-కడప

మే ఒకటో తేదీ నుంచి క్రికెట్ సమ్మర్ క్యాంప్ శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయని ఆసక్తి కలిగిన విద్యార్థులు తమ పేరును నమోదు చేసుకోవాలని సిఎవైడి కార్యదర్శి రెడ్డి ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శిక్షణ తరగతులు ఉదయం 6:30 నుంచి 8:30 వరకు మళ్లీ 4:30 నుంచి 6:30 వరకు ఉంటాయని తెలిపారు. మరిన్ని వివరాలకు అన్వర్ బాషా (కడప) 96188 83665, ఫిరోజ్ ఖాన్‌లోడి (నందలూరు) 6302699747, బి సుదర్శన్ (ప్రొద్దుటూరు) 8074452053, ఎం బాల గురువిరెడ్డి (బ్రహ్మంగారి మఠం) 9347862325లలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

రైల్వే కేంద్రంలో డిఆర్ఎం ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - నందలూరు

నందలూరు రైల్వే కేంద్రాన్ని గుంటకల్ డివిజనల్ రైల్వే మేనేజర్ వినీత్ సింగ్ గురువారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన రన్నింగ్ రూమ్, రైల్వే స్టేషన్, నూతనంగా నిర్మిస్తున్న రైలు అండర్ బ్రిడ్జిని పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిఇఎన్ కో-ఆర్డినేటర్ అక్కిరెడ్డి, డిఇఇ వీరయ్య, సీనియర్ డిసిఎం మనోజ్, సీనియర్ డిఓఎం శ్రావణ్ కుమార్, సిసిఐ జనార్ధన్, స్టేషన్ మేనేజర్ కమలాకర్ పాల్గొన్నారు.

అండర్ బ్రిడ్జిని పరిశీలిస్తున్న డిఆర్ఎం

ముగిసిన నామినేషన్ల పర్వం

కడప, రాజంపేట పార్లమెంట్‌కు 32 అసెంబ్లీ స్థానాలకు 126 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఎన్నికల నామినేషన్ల సందడిగా ముగిసింది. చివరిరోజైన గురువారం జిల్లాలో భారీ ర్యాలీలు, ట్రాఫిక్ ఆంక్షల మధ్య నడిచింది. కడప, అన్నమయ్య జిల్లాల్లో కడప, రాజంపేట పార్లమెంట్ స్థానాలకు 32, అసెంబ్లీ స్థానాలకు 126 నామినేషన్లు దాఖలు చేశారు. కడప పార్లమెంట్ స్థానానికి 13, రాజంపేట పార్లమెంట్ స్థానానికి 19 నామినేషన్లు దాఖలు చేశారు. కడప పార్లమెంట్ స్థానానికి ఇండిపెండెంట్లుగా టి.జయరాములు, కె.వంశీధరరెడ్డి, పి.ప్రభాకర్‌రెడ్డి, బి.మైసూరారెడ్డి, జి.సుధాకర్‌రెడ్డి, పి.శివ ప్రసాద్‌రెడ్డి, మహాజన రాజ్యం పార్టీ తరుపున షేక్ అమీన్‌సిరాన్, లిబరేషన్ కాంగ్రెస్ తరుపున షేక్ ఇమామ్ బాషా, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరుపున పి.మను మంతరెడ్డి, బిఎస్పీ తరుపున పి.గుర్రప్ప, జైభీభారత్ పార్టీ తరుపున పి.రమేష్, నామినేషన్లు దాఖలు చేశారు. రాజంపేట పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగాషేక్ బషీద్, అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున షేక్ మహబూబ్ బాషా, ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరుపున పెనుమాడు ప్రదీప్, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ తరుపున మూలాల చిదంబరరెడ్డి, జైభారత్ పార్టీ తరుపున బత్తల రమణయ్య, పిరమిడ్ పార్టీ తరుపున దేవకి సురేష్ కుమార్, కాంగ్రెస్ తరుపున షేక్ బషీద్ నామినేషన్లు దాఖలు చేశారు. కడప జిల్లాలోని అసెంబ్లీ నామినేషన్ల వివరాలను పరిశీలిస్తే పులివెందుల వైసిపి తరుపున వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, బద్వేల్ అసెంబ్లీకి వైసిపి తరుపున సుధ, సూపర్ రేంజర్స్ పార్టీ తరుపున కానుగాండ్ల ఓబయ్య, ఇండియన్ ప్రజాకాంగ్రెస్ పార్టీ తరుపున కోటపాటి నరసింహులు, కమలాపురం అసెంబ్లీకి టిడిపి తరుపున పుత్తాచైతన్యరెడ్డి, టిడిపి తరుపున పుత్తా నరసింహారెడ్డి, వైసిపి తరుపున నరేన్ రామాంజులరెడ్డి, బద్వేల్ అసెంబ్లీకి బిజెపి తరుపున బొజ్జా అరుణ రాజి దాఖలు చేశారు. ప్రొద్దుటూరు అసెంబ్లీకి జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ తరుపున ఇ.వి సురేష్‌బాబు, టిడిపి తరుపున ఎన్.వరదరాజులరెడ్డి బిఎస్పీ తరపున పిచ్చోళ్ల సుబ్బరాయుడు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరుపున పఠాన్ మహ్మద్‌రఫీ, కాంగ్రెస్ తరపున శికిలిగిరి ఇర్ఫాన్‌బాషా, షేక్ మహ్మద్‌పూలనజీర్, మైదుకూరు అసెంబ్లీకి వైసిపి తరుపున శెట్టిపల్లి అశోక్‌రెడ్డి, జాతీయజనసేన పార్టీ తరుపున పి.లక్ష్మీనారాయ ణరెడ్డి, ఆర్ఎస్‌పి తరుపున ఎం.రఘురామిరెడ్డి, టిడిపి తరుపున పుట్టా సుధాకర్ యాదవ్, కాంగ్రెస్ తరుపున గుండ్లకుంట శ్రీరాములు నామినేషన్లు దాఖలు చేశారు. అన్నమయ్య జిల్లాలో రాయచోటి అసెంబ్లీకి బిఎస్‌పి తరుపున ఆంజనే యులు, కాంగ్రెస్ తరుపున అమీర్‌బాషా, నవంబర్ కాంగ్రెస్ తరు పున షేక్ దర్బార్‌వళి, ఆలిండియా ఫార్వర్డ్‌బ్లాక్ బిఎల్‌ఓసి పార్టీ తరు పున చెన్నూరు బాబు, రాజంపేట అసెంబ్లీ టిడిపి తరుపున సుగ వాసి బాలసుబ్రమణ్యం, సుగవాసి సునీత, వైసిపి తరుపున ఆకేపాటి అమరనాథరెడ్డి, ఆకేపాటి మురళీరెడ్డి, బిఎస్పీ తరుపున మహాదేవయ్య, సిపిఐ నుంచి విశ్వనాథనాయక్ బొకే, సమాజ్‌వాదీ పార్టీ నుంచి షేక్ షహనాజ్, నామి నేషన్ దాఖలు చేశారు. రైల్వేకోడూరు అసెంబ్లీకి ఇండిపెం డెంట్లుగా నగరిపాటి మహేశ్వర, మారెళ్ల మణి, పెండికళ్ల లక్ష్మీనరసయ్య, బీదం ప్రవీన్, కాకి లక్ష్మీనరేష్, పుట్టిక సుబ్బ రాయుడు, నగరిపాటి సంతోష్ కుమార్, ఆళ్ల ఈశ్వరయ్య, చౌడవరం సుబ్బనరసయ్య, పులీల రమేష్‌బాబు, యాడిక అంజిబాబు, బియ్యల శంకరయ్య, భారత చైతన్య యువజన పార్టీ తరుపున రెడ్డిపాకు మహేష్ నామినేషన్ దాఖలు చేశారు. పీలేరు అసెంబ్లీకి వైసిపి తరుపున చింతల రామచంద్రారెడ్డి, నీరజ, ఇండిపెండెంట్‌గా మంజునాథ్, బిఎస్పీ తరుపున వెంకటరమణ, అంజాద్ కాంగ్రెస్ తరుపున ఎ.అంకా లేశ్వరి, మదనపల్లి అసెంబ్లీకి వైసిపి తరుపున నిస్సార్ అహ్మద్, ఇండిపెండెంటుగా షేక్, హసన్, ఎం.గుల్జార్ బాషా, ఆకాష్ నామినేషన్ దాఖలు చేశారు.

ప్రమాద బీమా పాలసీని పరిశీలిస్తున్న ప్రకాష్

ప్రమాద బీమా పాలసీని సద్వినియోగం చేసుకోండి

- చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ ప్రకాష్

ప్రజాశక్తి-మదనపల్లి

ఆంధ్రప్రదేశ్‌లోని పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ప్రమాద బీమా పాలసీని ప్రవేశపెట్టినట్లు చీఫ్ పోస్ట్మాస్టర్ జనరల్ ప్రకాష్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మదనపల్లె ప్రధాన పోస్టల్ తపాలా కార్యాలయం పరిధిలోని బసినికొండ బ్రాంచ్ కార్యాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో యాక్సిడెంట్ ప్రమాద బీమా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. రూ.520 చెల్లిస్తే రూ.10 లక్షల వరకు, రూ.320 చెల్లిస్తే రూ.5 లక్షల వరకు పోస్టల్ బీమా వర్తిస్తుందన్నారు. యాక్సిడెంట్లు బీమా తీసుకున్న పాలసీదారులు ప్రమాదవశాత్తు మరణించిన, లేదా శాశ్వత అంగవైకల్యం పొందిన పూర్తి పాలసీ డబ్బులు చెల్లిస్తామన్నారు. యాక్సిడెంట్ పాలసీ తీసుకున్న పాలసీదారులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు పోస్టల్ శాఖ కల్పించినట్లు వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమీప పోస్టల్ కార్యాలయాల్లో పాలసీలను పొందవచ్చన్నారు. బసినికొండ బ్రాంచ్ కార్యాలయంలో గత ఏడాది 1100 నూతన అకౌంట్లు ఓపెన్ కావడంతో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ కె.నాగలతను చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ ప్రకాష్ ప్రశంశించారు. బసినికొండ పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ కార్యాలయంలో 2500 అకౌంట్లకు పైగా రన్నింగ్‌లో ఉండటంపై ఆయన బిపిఎంను అభినందించారు. ఆర్‌పిఎల్ఐ అకౌంట్లను మరింత పెంచాలని బిపిఎంకు సూచించారు. ఆయన వెంట సిఐపిటి మేనేజర్ శర్వనన్, చిత్తూరు, మదనపల్లె పోస్టల్ అసిస్టెంట్ సూపర్డెంట్ నీలిమ, గణపతి, సిబ్బంది అమర్నాథ్ పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

కడపలో టిడిపికి మరో షాక్ తగిలింది. తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత, కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి వైసిపిలో చేరారు. గురువారం నామినేషన్ వేయడానికి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వీరశివారెడ్డి వైసిపి కండువా కప్పుకున్నారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాల్ని సిఎం జగన్ నేరుగా లబ్ధిదారుల ఇళ్లకే అందిస్తున్నారన్నారు. ఆ సంక్షేమ పథకాల్ని చూసి, జగన్ చేసే మంచిపనికి ఆకర్షితుడినయ్యానన్నారు. ఇప్పటి వరకు అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలని చెప్పారు. వైసిపి తన సేవల్ని ఎలా ఉపయోగించుకున్నా తప్పకుండా నా బాధ్యతలను విధేయతతో నిర్వహిస్తానన్నారు. ఆయనతోపాటు కమలాపురం నాయకులు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, నాయకులు మల్లికార్జునరెడ్డి, ఎస్‌వి.సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

వీరశివారెడ్డికి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

ఎన్నికల ఏర్పాట్లపై పరిశీలకులు సంతృప్తి

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న పరిశీలకులు

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల సన్నద్ధతపై భారత ఎన్నికల సంఘం జిల్లాకు కేటాయించిన ఎన్నికల పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం స్థానిక రాయ చోటి కలెక్టరేట్లోని విసి హాల్‌లో జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్, ఎస్‌పి కృష్ణారావు, నోడల్ ఆఫీసర్లతో కలిసి అన్నమయ్య జిల్లాకు భారత ఎన్నికల సంఘం కేటాయించిన ఎన్నికల సాధా రణ పరిశీలకులు ఓం ప్రకాష్ బంకర్ (ఐఎఎస్), కవిత ఎస్. మనికేరి (ఐఎఎస్), శాంతి భద్రతల పరిశీలకులు దిల్ నవాజ్ అహ్మద్ (ఐపిఎస్), ఎన్నికల వ్యయ పరిశీలకులు రవీందర్ కుమార్ (ఐఆర్ఎస్), ఎస్.జి.మూన్ (ఐఆర్ఎస్), వైభవ్ శుక్ల (ఐఎఎస్)లకు జిల్లాలో సార్వత్రిక ఎన్నికల సన్నద్ధత గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త కిషోర్ మాట్లాడుతూ ఎన్ని కలకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నామని ఎక్కడా ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఎంసిసి, వ్యయ పర్య వేక్షణ, సమాచార సాంకేతికత, ఇవిఎంల నిర్వహణ, పోస్టల్ బ్యాలె ట్‌ల నిర్వహణ, ఎంసిఎంసి తదితర అంశాలకు నోడల్ ఆఫీసర్లను కేటాయించామని వారికి వివరించారు. జిల్లాలో పలుమార్లు పోలీసు, కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించి ప్రజలలో భయాం దోళనలు లేకుండా ఓటింగ్ వేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఓటు వేసేందుకు ప్రజలలో అవగాహన కల్పించేందుకు జిల్లాలో అన్నిచోట్ల స్వీప్ కార్యక్రమాలను నిర్వహించామన్నారు. జిల్లాలో 85 సంవత్సరాల పైబడిన ఓటర్లకు ఇంటి దగ్గరే ఓటు వేసేందుకు తగు చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన దగ్గరి నుంచి నేటి వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా సాగిందని వారికి వివరించారు. అనంతరం ఎస్‌పి కృష్ణారావు మాట్లాడుతూ జిల్లాలో ప్రజలందరూ ఎటువంటి భయాలు లేకుండా ఓటు వేసేందుకు తగిన చర్యలు తీసుకున్నామని ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, తదితర బృందాలతో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాట్లు చేసుకున్నామని పరిశీలకులకు వివరించారు జిల్లాలో అవసరమైనచోట్ల చెక్పోస్టులు ఏర్పాటు చేసుకొని డబ్బు మరియు మద్యం ప్రభావం ఓటర్ల పై లేకుండా చేసేందుకు తగిన చర్యలు తీసుకున్నామన్నారు. అనంతరం పరిశీలకులు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలకు సన్నద్ధత సంత ృప్తికరంగా ఉందని, ఇదే సన్నద్ధతను ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు కొనసాగించి ఎన్నికల నిర్వహణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. సమావేశానికి ముందు సార్వత్రిక ఎన్నికల కొరకు కలెక్టరేట్ నందు ఏర్పాటుచేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించి, ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.

స్వయం ప్రతిపత్తి లెటర్ చూపిస్తున్న రాజగోపాల్‌రెడ్డి

సిఎస్ఎస్ఆర్, ఎస్ఆర్ఆర్ఎం కళాశాలలకు స్వయం ప్రతిపత్తి హోదా

ప్రజాశక్తి-కమలాపురం

యోగి వేమన విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న సిఎస్ఎస్ఆర్, ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ, పిజి కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా కల్పించారని కళాశాల కారెస్పాండెంట్ సి.వి.రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ కళాశాలకు అటానమస్ కాలేజీలపై స్టాండింగ్ కమిటీ చేసిన సిఫార్సును కమిషన్ ఈ నెల 16వ తేదీన జరిగిన సమావేశంలో ఆమోదించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ యూజిసి నిబంధన ప్రకారం అటానమస్ స్టేటస్, మెయింటెనెన్స్ స్టాండర్స్ అటానమస్ కాలేజీగా స్వయం ప్రతిపత్తి హోదా మంజూరు చేశారని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది డాక్టర్ పల్లాకృష్ణ, జి.వినోద్ పాల్గొన్నారు.

సమాజ సేవా సమితి జిల్లా కార్యదర్శిగా హరిప్రసాద్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అన్నమయ్య జిల్లా సమాజ సేవా సమితి జిల్లా కార్యదర్శిగా రాజంపేట పట్టణానికి చెందిన లావునూరి హరిప్రసాద్‌ను నియమించినట్లు సమాజ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు వాండ్రాసి పెంచలయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం జరిగిన అన్నమయ్య జిల్లా కమిటీ ఎంపికలో ఆయనకు జిల్లా కార్యదర్శిగా స్థానం లభించిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన లావునూరి హరిప్రసాద్ మాట్లాడుతూ నిత్యం సమాజంలోని పేదలకు, అనాథలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ విద్యార్థులు, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సమాజ సేవా సమితి మండలాల వారిగా బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తనను జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులు వాండ్రాసి పెంచలయ్యకు, రాష్ట్ర కార్యదర్శి చింతా బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా శ్రీకోదండరాముడి చక్రస్నానం

- ధ్వజారోహణంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు
- నేడు పుష్పయాగం

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

వైఎస్ఆర్ జిల్లా ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరిరోజైన గురువారం ఆలయ సమీపంలోని పుష్కరిణిలో చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయంలో ఉదయం 4 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఆలయ శుద్ధి, ఆరాధన నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు శ్రీ లక్ష్మణ సమేత సీతారాములవారు తిరుచ్చిలో, సుదర్శన చక్రత్తాళ్వార్ పల్లకిలో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు వేంచేశారు. ఉదయం 10.30 నుండి 11.15 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో సీతారామ లక్ష్మణ సరసన చక్రత్తాళ్వార్లు పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంతో అభిషేకాలు అందుకున్నారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్ఛారణ నడుమ శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో శ్రీకోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. కార్యక్రమంలో డెప్యూటీ ఇఒ నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

నేడు పుష్పయాగం : శ్రీ కోదండరామస్వామి ఆలయంలో 10వ రోజు శుక్రవారం సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నారు.

కోదండరాముడిని చక్రస్నానానికి ఊరేగింపుగా తీసుకెళుతున్న అర్చకులు